ఈనాడు పెళ్లిపందిరి.నెట్
www.eenadupellipandiri.net
ఆగష్టు 19న కడపలో
క్రైస్తవ (అన్ని కులాలు) వధూవరుల వివాహ పరిచయ వేదిక
పరిచయ వేదికలో నమోదు చేసుకోవడానికి
ఆఖరు తేది : 16-08-2017 (బుధవారం)
రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు
వివరాలకు :Ph: 8008551141, 9100058126, 8008551140

ఈనాడు
అనంతపురం
సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు

బోధన.. వేదన!

- ఎస్కేయూలో అధ్యాపకుల కొరత
- విద్యార్థుల్లో కొరవడిన ప్రమాణాలు
- బతుకు పాఠాలు నేర్వని యువతరం



ఒక్కరుంటే ఒట్టే!

'ఇక్కడ బోధన చేస్తున్నది పాలిమర్‌సైన్సు విభాగంలో పోస్టు డాక్టరల్ ఫెలోషిప్ అభ్యర్థి (పీడీఎఫ్). మొత్తం 36 మంది విద్యార్థులు, 10 మంది పరిశోధకులు ఉన్నారు. రాష్ట్రంలో ఈకోర్సు ఎక్కడా లేదు. ఉపాధికి దన్నుగా నిలిచే కోర్సు. కనీసం ఒక్క అధ్యాపకుడు కూడా లేరు. 1985లోనే విభాగం ఏర్పాటైంది. ప్రారంభంలో ఆరుగురు ఉండగా అందరూ పదవీ విరమణ చేశారు. రెగ్యులర్ అధ్యాపకులు లేరు. పీడీఎఫ్‌లతో బోధన చేయించాల్సి వస్తోంది.'



- ఎస్‌కేయూ ఏర్పాటు: 1981
- విభాగాలు: 29
- కోర్సులు: 42
- ప్రారంభంలో అధ్యాపకులు: 252
- తాజాగా ఉన్నది: 83

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయలు విశ్వవిద్యాలయం శాఖోపశాఖలుగా విస్తరించింది.. విశ్వఖ్యాతి సాధించింది. ఒకే ఒక్క కళాశాల, నాలుగు విభాగాలు.. వంద మంది విద్యార్థులతో ఆరంభమైన వర్సిటీ.. ఇంతింతై అన్నట్లు 29 విభాగాలు ఏర్పాటయ్యాయి. 42 కోర్సులు అందిస్తూ.. 6 వేల మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించింది. ఈ లెక్కన కనీసం 500 మంది అధ్యాపకులతో కళకళలాడాల్సి ఉంది. కానీ కేవలం 83 మంది అధ్యాపకులే శాశ్వత ఉద్యోగులుగా ఉన్నారంటే. . బోధన ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా వర్సిటీల్లో బోధన, పరిశోధన, విస్తరణ సమపాళ్లలో ఉంటేనే ఖ్యాతి ఖండాంతరాలకు చేరుకుంటుంది. ఎస్‌కేయూలో చాలీచాలని అధ్యాపకులతోనే కొంతవరకు ప్రగతి సాధిస్తున్నారు. ఆశించిన మేరకు బోధకులు ఉంటే ఆశావహ ఫలితాలను సాధిస్తుందనడంలో ఏమాత్రం సందేహం లేదు. గతంలో టీచింగ్ పర్సన్ల ద్వారా బోధన సాగిస్తుండగా.. ఈ ఏడాది ఆ ప్రక్రియకు అడ్డంకులు ఎదురయ్యాయి.

యూజీసీ ఏం చెబుతోందంటే..

విశ్వవిద్యాలయాల

మిగతా 7లో

కన్నయ్య వేడుక.. చూద్దాం రండి...



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. అనంతలోని ఇస్కాన్ మందిరంలో సోమవారం ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మూడురోజులపాటు వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నల్లనయ్య అందచందాలను తిలకించేందుకు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

నీటి విడుదల లేనట్లే!

★ హెచ్చెల్సీ వాటాపై తర్జనభర్జన
★ 22న ఐఏబీ సమావేశం



హెచ్చెల్సీ ప్రధాన కాలువ (పాతచిత్రం)

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయంలో ఆశించిన మేర నీటి నిల్వలు లేకపోవడంతో హెచ్చెల్సీ వాటాను ఎప్పటి నుంచి తీసుకోవాలన్న దానిపై జిల్లా యంత్రాంగం తర్జనభర్జన పడుతోంది. ఒక్క ఎకరా ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వకూడదని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. హెచ్చెల్సీకి వచ్చే వాటాను తాగునీటికి పక్కాగా పంపకాలు చేసేందుకు జిల్లా

మిగతా 7లో

పూడిక.. దోపిడీ వేడుక!



హౌసింగ్‌బోర్డు కాలనీలోని రాంనరేష్ కల్యాణ మండపం వద్ద ఉన్న కాలువ ఇది. ఈ కాలువలో పూడిక ఏమాత్రం లేదు. మురుగు నీరు సజావుగా పారుతోంది. అయినా పూడిక తీయాల్సి ఉందని వర్కు‌ఇన్‌స్పెక్టర్లు అంచనాలు రూపొందించి, టెండర్లు కూడా నిర్వహించారు. కాలువలో లేని పూడికను తీసినట్లు దస్త్రం సృష్టించి సుమారు రూ. 50 వేలు జేబులు నింపుకొనేందుకు రంగం సిద్ధం చేశారు.

- టెండర్ల ముసుగులో అక్రమం
- నిధుల స్వాహాకు రంగం
- నగరపాలకలో మరో బాగోతం

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: అనంత నగరపాలక సంస్థలో అవినీతికి అంతులేకుండా పోతోంది. చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలోనూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా పూడికతీత పనుల్లో నిధుల దోపిడీకి తెరతీశారు. పారిశుద్ధ్య కార్మికులు చేయాల్సిన పనులను సైతం గుత్తేదార్లకు అప్పగించి సుమారు రూ.అర కోటి పైగా అడ్డదారిలో జేబులు నింపుకొనేందుకు రంగం సిద్ధం చేశారు. టెండర్ల ముసుగులో అక్రమాలను సక్రమం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. పూడికతీతలోనూ కాసుల వేట సాగించడం దారుణం. ఇంజినీరింగ్ విభాగంలోని వర్కు‌ఇన్‌స్పెక్టర్లు, నాయకులు కుమ్మక్కై దోపిడీ చేసేందుకు కుట్ర పన్నారు.

గుత్తేదారులతో కుమ్మక్కు

మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేయాల్సిన బాధ్యత నగరపాలక సంస్థపై ఉంది. సాధారణంగా సంస్థకు చెందిన పారిశుద్ధ్య కార్మికులే పూడిక తొలగిస్తారు. కార్మికులు దిగలేనంత పెద్ద కాలువల్లో మాత్రమే యంత్రాలతో పనులు చేయిస్తారు. ఈ క్రమంలో పెద్దకాలువల్లో పూడికతీతకు టెండర్లు నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. నగరంలోని 50 డివిజన్లలో ఉన్న పెద్ద కాలువలకు అంచనాలు రూపొందించాలని వర్కు‌ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. వర్కు‌ఇన్‌స్పెక్టర్ల తీరు ఆడిందే ఆట, పాడిందే పాటగా ఉంది. వీరు స్థానిక నాయకులు, గుత్తేదారులతో కుమ్మక్కై చిన్నపాటి కాలువలు, అసలు పూడికలేని వాటిని కూడా ఎంపిక చేసి, అంచనాలు రూపొందించారు. మొత్తం 55 కాలువలు గుర్తించి,

మిగతా 7లో

అక్రమాలు వెలుగులోకి..

55 కాలువల్లో పూడికతీతకు టెండర్లు నిర్వహించారు. ఇందులో 17 పనులకు గుత్తేదారులు ఒప్పందం చేసుకున్నారు. మిగిలిన వాటికి ఒప్పందం చేసుకునేందుకు ముందుకు రాలేదు. దీంతో ఒప్పందం చేసుకున్న కాలువలను నగరపాలక అధికారులు పరిశీలించారు. కాలువల్లో పూడిక లేకపోవడం, పారిశుద్ధ్య కార్మికులు చేయాల్సిన పనులు కూడా టెండరులో చేర్చినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు కారకులెవరని ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. టెండరు చేర్చిన కాలువల్లో అరకొరగా పూడికతీసి రూ.లక్షలు బిల్లు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని కాలువల్లో పూడిక తీయకుండానే నిధులు కాజేసేందుకు కుట్ర జరుగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గతేడాది కూడా పూడికతీతపై విమర్శలొచ్చాయి. దీంతో కొన్ని బిల్లులు నిలుపుదల చేశారు.

ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య



శివశంకర్‌నాయక్

మొటుకుపల్లి, (కదిరిపట్టణం), న్యూస్‌టుడే: పెళ్లి చేసుకున్న ఇద్దరు భార్యలు పిల్లలతో పాటు వదిలి వెళ్లిపోవడంతో ఒంటిరితనాన్ని భరించలేక మొటుకుపల్లిలో ఓవ్యక్తి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కదిరి గ్రామీణ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు. మొటుకుపల్లికి చెందిన శివశంకర్‌నాయక్ (చంద్రశేఖర్‌నాయక్) ఆదివారం తన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. నాయక్ మొదటి భార్యకు కొడుకు, కుమార్తె పదిహేనేళ్ల క్రితం ఆమె భర్తతో గొడపడి పుట్టింటికి వెళ్లిపోయింది. తరువాత జ్యోతిని రెండో పెళ్లిచేసుకున్నాడు. కొన్నేళ్లపాటు అన్యోన్యంగా వీరి మధ్య గొడవలు మొదలయ్యాయి. నాయక్ రెండో భార్య జ్యోతి భర్తను వదిలేసి మదనపల్లెకు వెళ్లిపోయింది. ఇద్దరు భార్యలు పిల్లలతో పాటు వెళ్లిపోవడంతో ట్రాక్టర్‌కు దినకూలీగా వెళ్తూ ఒంటరితనాన్ని భరించలేక మద్యానికి బానిసయ్యాడు. కొంతకాలంగా పనికి వెళ్లివచ్చాక ఇంటికే పరిమితమయినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు. బంధువుల ద్వారా భర్త మరణవార్త తెలుసుకున్న చిన్నభార్య జ్యోతి గ్రామానికి వచ్చింది. కదిరి గ్రామీణ ఎస్సై వెంకటప్రసాద్ కేసు నమోదుచేసుకుని మృతదేహాన్ని కదిరి ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.

ప్రాణం తీసిన అతివేగం


దెబ్బతిన్న వాహనం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు నుంచి కొడపగానిపల్లికి వెళుతున్న 407 వాహనం అదుపుతప్పి రోడ్డుపక్కనున్న చింతచెట్టును ఢీకొనడంతో డ్రైవర్ మారుతి (35) అక్కడికక్కడే మృతి చెందాడు. మామిళ్లకుంట క్రాస్‌కు చెందిన వాహనానికి కొడపగానిపల్లికి చెందిన బావయ్య కుమారుడు మారుతి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజులక్రితం అద్దెకు పంపిన వాహనం ఆదివారం కొత్తచెరువుకు చేరుకుంది. చక్రాల్లో గాలి నింపుకొని మారుతి సాయంత్రం 7గంటలకు స్థానికుడైన సత్తిని ఎక్కించుకుని కొడపగానిపల్లికి బయల్దేరాడు. అతివేగంతో వాహనాన్ని అదుపుచేయలేక శాంతినికేతన్ పాఠశాల దగ్గర రోడ్డుకు పూర్తి కుడివైపున్న చింతచెట్టును ఢీకొంది. తరువాత బోల్తాపడి మరోచెట్టును ఢీకొని ఆగిపోయింది. ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా సత్తి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. తల్లిదండ్రులు, భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సి.ఐ రవి కుమార్, ఎస్.ఐ రాజశేఖరరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రున్ని 108లో తరలించారు. తరువాత మృతదేహాన్ని పరిశీలించి మారుతిగా గుర్తించారు. రోడ్డుకు ఎడమవైపు వెళ్లాల్సిన వాహనం పూర్తి కుడివైపుకు ఎందుకు వచ్చింది. ఎదురుగా వెళుతున్న వాహనాన్ని దాటుకునే ప్రయత్నంలో అదుపుతప్పిందాని విచారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

రైలు ఢీకొని కూలి దుర్మరణం


రైలు పట్టాల వద్ద లక్ష్మయ్య మృతదేహం

బ్రాహ్మణపల్లి (సోమందేపల్లి), న్యూస్‌టుడే: మండలంలోని జూలుకుంట గ్రామానికి చెందిన దళిత లక్ష్మయ్య(35) బ్రాహ్మణపల్లి వద్ద రైలు ఢీకొని మృతి చెందారు. రైలు పట్టాల వద్ద అతని మృతదేహాన్ని ఆదివారం ఉదయం గ్రామస్థులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. హిందూపురం రైల్వే జమేదారు మహదేవ్ కథనం మేరకు మండలంలోని జూలుకుంట గ్రామ రెవెన్యూ సహాయకుడు హనుమంతప్ప కుమారుడైన లక్ష్మయ్య పెనుకొండ వద్ద ఇటుకల తయారీ పనులకు వెళ్లే వారు. ఉదయం బస్సులో వెళ్లి, తిరిగి రాత్రి గ్రామానికి వచ్చేవారు. కూలి పనులతో వచ్చే సొమ్ముతో కుటుంబాన్ని పోషించేవారు. శనివారం రాత్రి బ్రాహ్మణపల్లి గ్రామంలో పని ఉందని వెళ్లిన లక్ష్మయ్యను రైలు ఢీకొనడంతోనే మృతి చెంది ఉండవచ్చనని మహదేవ్ తెలిపారు. ఈ ఘటన శనివారం రాత్రి లేక ఆదివారం తెల్లవారుజామున జరిగిందా? ఏ రైలు ఢీకొన్నదో కచ్చితంగా తెలియడం లేదన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాగును పరిశీలించిన రెవెన్యూ అధికారులు


రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపల్లి, నల్లూరు పొలాలను, వాగును ఆదివారం రెవెన్యూ, సర్వేయర్ అధికారులు పరిశీలించారు. ఇక్కడ భూముల ఆక్రమణ వైనంపై ఆదివారం 'ఈనాడు'లో 'రొద్దం.. మాయకు నిలువుటద్దం!' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన రొద్దం తహసీల్దారు రామకృష్ణ, ఆర్ఐ నరేశ్, వీఆర్వో హరిత 156 సర్వే నెంబరులోని వాగును సర్వేయర్ మైనోద్దీన్ ద్వారా తనిఖీ చేయించారు. రైతులను విచారించారు. ఇందులో డైక్లాడ్ ప్రకారం రైతుల భూమిలో వంక వెళ్తోందని అధికారులు తెలిపారు. నివేదికతో పాటు సర్వేయర్ గీయించిన స్కెచ్‌ను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు తహసీల్దారు వివరించారు. కార్యాలయంలో చేపట్టే మార్పులు, చేర్పులను వెబ్‌ల్యాండ్‌లో భూ వివరాలను కచ్చితంగా పరిశీలించి అంతర్జాలంలో నమోదు ప్రక్రియ చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు.

రహదారి ప్రమాదంలో ఒకరి మృతి


మృతిచెందిన శివ


గాయపడిన అజయ్‌కుమార్

గుంతకల్లు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గుంతకల్లు పట్టణం హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ఒక వ్యక్తి మృతిచెందగా. . మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఆదివారం కర్నూలు జిల్లా హత్తిబెలగల్ గ్రామం సమీపంలో చోటుచేసుకుంది. ప్రమాదంలో శివ (26) అక్కడికక్కడే మృతిచెందగా.. అజయ్‌కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు. వీరు ఇరువురు గూళ్యం జమీపంలోని వాగులో ఉండే ఇసుకను పరిశీలించడానికి గుంతకల్లు నుంచి ద్విచక్రవాహనంపై వెళ్లారు. తిరిగి గుంతకల్లుకు వచ్చే సమయంలో ప్రమాదానికి గురయ్యారు. వాహనాన్ని శివ నడుపుతుండగా.. కంటిలో నలుసు పడటంతో అతడు రోడ్డుమీద వెళుతున్న బండిని గుర్తించలేక ఢీకొట్టాడు. దీంతో శివ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. శివ మృతదేహాన్ని, గాయపడిన అజయ్‌కుమార్‌ను కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. శివ అవివాహితుడని కుటుంబ సభ్యులు చెప్పారు.

వాహనం ఢీకొని బ్యాంకు సీఈవో ..


రోడ్డుపై పడిపోయిన ఆనంద్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని జాతీయ రహదారిపై రవి పెట్రోలు బంకు సమీపంలో సర్వీసు రోడ్డులో ఆదివారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. దీంతో ఓ వాహనంపై వెళుతున్న ఏడీసీసీ బ్యాంకు కనగానపల్లి బ్రాంచి సీఈవో ఆనంద్(52) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స కోసం తొలుత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మరో వాహనంపై వెళ్తున్న దాదాపీర్ స్వల్పంగా గాయపడ్డాడు. అనంత ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితం లేని యువతిపై అత్యాచారం

తాడిపత్రి గ్రామీణం, న్యూస్‌టుడే: మతిస్థిమితం సరిగా లేని యువతిపై గుర్తుతెలియని వ్యక్తి అత్యాచారం చేసినట్లుగా తాడిపత్రి గ్రామీణ ఎస్సై రామక్రిష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి మండలం నందలపాడు కాలనీకి చెందిన ఓ మతిస్థితిమితం సరిగా లేని యువతి శనివారం మధ్యాహ్న సమయంలో బహిర్భూమి కోసం బయటికి వచ్చింది. రాత్రి 11 గంటలు అవుతున్నా కూడా ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆమె కోసం వెతికారు. గన్నెవారిపల్లికాలనీలోని ఐశ్వర్ల విల్లా వద్ద ఉన్న హైవే సమీపంలో ఓ వ్యక్తి ఆ యువతిని బలవంతంగా లాక్కొస్తున్నట్లుగా గుర్తించి అతని పట్టుకుని వివరాలు అడగ్గా.. తన పేరు బాలరంగయ్య అని తండ్రి పేరు రంగయ్య అని చెప్పి పారిపోయాడు. అనంతరం యువతిని అడగ్గా.. తనను బలవంతంగా ఇక్కడికి లాక్కుని వచ్చి అత్యాచారం చేశాడని తెలిపింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వివరించారు.

గుర్తు తెలియని శవం లభ్యం

ముచ్చుకోట (పెద్దపప్పూరు), న్యూస్‌టుడే: మండలంలోని ముచ్చుకోట అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఆదివారం లభ్యమైంది. ప్రధాన రహదారి పక్కన కొండపైన మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించారు. ఏఎస్సై వహీద్‌బాష సిబ్బందితో కలసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతునికి 60 ఏళ్లలోపు వయస్సు ఉంటుదని తెలిపారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

అంతర్రాష్ట్ర దొంగ కోసం గాలింపు

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే : మండలకేంద్రంలో మూడురోజుల క్రితం గస్తీ పోలీసులను చూసి వేగంగా వెళ్లి పోలీసుస్టేషన్ వద్ద డివైడర్‌ను ఢీ కొట్టడంతో కారును అక్కడ వదిలి పరారీ అయిన అంతరాష్ట్ర దొంగ కోసం స్థానిక పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. వదిలి వెళ్లిన కారును (నెంబరు కే.ఏ.04జడ్ 5155) ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది సోదా చేయగా రెండు సెల్‌ఫోన్లు, దొంగతనానికి ఉపయోగించే ఇనుప పరికరాలతో పాటు, కొంత గంజాయి దొరికింది. కారులో దొరికిన సెల్‌ఫోన్‌లో కాల్‌లిస్టు, ఫేస్‌బుక్ సమాచారం ఆధారంగా కారు వదిన వెళ్లిన దుండగుణ్ని పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. దొరికిన సెల్‌ఫోన్‌లో ఒకటి గుంటూరు జిల్లా కోటప్పకొండకు చెందిన రమేష్ జువారిగా పోలీసులు గుర్తించారు. రెండు నెలల క్రితం రమేష్ జువారి ఇంట్లో సెల్‌ఫోన్‌తో పాటు బంగారం చోరీ అయినట్లు తెలిసింది. కాల్‌లిస్టు ఆధారంగా కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. ఆ దొంగ పేరు పెద్దసాని తిరుపాల్ స్వామి (వంశీ) అని, అతనిది ప్రకాశం జిల్లా పొదిలిగా పోలీసుల విచారణలో తెలిసింది. ఇతను కదిరి ప్రాంతంలోని నడిమిపల్లిలో అద్దె ఇంట్లో ఉంటునట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దుండగుడు గతంలో తెలంగాణ, శ్రీకాళహస్తి, పుట్టపర్తి, కదిరి, అనంతపురం ప్రాంతాల్లో చోరీలు చేసినట్లు తెలిసింది. వదిలివెళ్లిన కారు నెల రోజుల క్రితం రాప్తాడు వద్ద నల్లమాడ తహసీల్దార్ అబ్దుల్ హమీద్ పార్కింగ్ చేసి ఉండగా, చోరీ అయిందని పోలీసులు గుర్తించారు.


దొంగ వదిలి వెళ్లిన కారు

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	కేజీ
కోడిమాంసం -	రూ. 140
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ. 170
బోన్‌లెస్ -	రూ. 300
హోల్‌సేల్ లైవ్ -	రూ 72
నాటుకోడి (లైవ్) -	రూ. 330
నాటుకోడి మాంసం -	రూ. 350

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ. 440
గొర్రె మాంసం- కేజీ రూ. 380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ. 120
కట్ల రూహు చేపలు రూ. 130
బాంగ్డా చేపలు- రూ. 200
బోన్‌లెస్ చేపలు- రూ. 220
చిన్న టైగర్ రొయ్యలు- రూ. 240
పీతలు - రూ. 170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) - రూ. 52
హోల్‌సేల్(100) - రూ. 400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	310.00	250.00
గరిష్ఠ ధర:	407.00	346.00
సగటు ధర:	358.00	307.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... లై
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. నేనే రాజు నేనే మంత్రి
- గౌతమి... గౌతమ్‌నంద
- త్రివేణి... జయ జానకి నాయక
- తరంగిణి... నక్షత్రం
- తేజస్విని... నిన్నుకోరి
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. లై
- స్వప్న... సక్కర్ పంచ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... రారండోయ్ వేడుక చూద్దాం

సాంకేతిక శిక్షణ.. ఉపాధికి రక్షణ

▼ యువతకు భరోసా ▼ బిందుసేద్యంతో ఉపాధి బాట



యంత్రాల పనితీరును వివరిస్తున్న పీడీ వెంకటేశ్వర్లు

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే: కరవు, వర్షాభావం నెలకొన్న అనంతలో వ్యవసాయ ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోంది. బిందు, తుంపర సేద్యానికి ప్రాధాన్యత ఇస్తోంది. సాంకేతిక తోడ్పాటును అందిస్తోంది. భారీగా రాయితీలు ప్రకటించింది. ఈ క్రమంలో జిల్లాలో సూక్ష్మసేద్యం పెరుగుతోంది. వేరుసెనగ, పండ్ల తోటలతోపాటు ఇతర పంటలకు సైతం బిందు పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పరికరాలను అమర్చేందుకు సిబ్బంది కొరత నెలకొంది. పరికరాలు మంజూరైనా.. పొలంలో అమర్చడం ఆలస్యం కావడం, సాగు జాప్యం, దిగుబడి తగ్గడం వంటి సమస్యలతో రైతులు సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో సూక్ష్మసాగు నీటి పథక అధికారులు గ్రామాల్లో చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి చూపించాలని భావించారు. అనుకున్నదే తడవుగా ఆచరణలో పెట్టారు. డ్రిప్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి నిరుద్యోగ యువతను గుర్తించారు. వారందరికీ సాంకేతికపరంగా శిక్షణ ఇస్తున్నారు. నెల రోజుల ఉచిత శిక్షణలో భాగంగా 5 రోజులు తరగతి గదిలో డ్రిప్‌పై మెలకువలు, 25 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పాఠాలు నేర్పిస్తున్నారు. శిక్షణలో రోజుకు రూ.200 టీఏ, డీఏలు(దూరాన్నిబట్టి), అనంతరం నెలకు రూ.8 వేలు వేతనం ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. మొత్తం 120 మంది నిరుద్యోగులకు అవకాశం కల్పించారు. మూడు బృందాలకు శిక్షణ పూర్తయింది. మరో బృందం శిక్షణ కొనసాగుతోంది. వీరిని మైక్రో ఇరిగేషన్ టెక్నిషియన్లు(ఎంఐడీ)గా పిలుస్తారు.

ప్రావీణ్యం ఉంటే..

మైక్రోఇరిగేషన్ టెక్నిషియన్లలో ప్రావీణ్యం ఉంటే ఉన్నత స్థాయికి ఎదగవచ్చు. జిల్లాలో బిందు పరికరాలు అమర్చేందుకు అవసరమైన సిబ్బంది లేరు. దీంతో ఆయా కంపెనీలు సకాలంలో స్పందించక రైతులకు ఇబ్బందులు ఎదురయ్యేవి. దీంతో యువతకు సాంకేతికపరంగా శిక్షణ ఇచ్చారు. వారందరినీ నిష్ణాతులుగా తయారు చేశారు. డ్రిప్ పరికరాలు మంజూరు చేయడమే ఆలస్యం. టెక్నిషియన్లు పొలాలకు చేరుకుని సామగ్రిని అమర్చడంలో నిమగ్నమవుతున్నారు. రైతులకు అండగా నిలుస్తున్నారు. టెక్నిషియన్లే కాకుండా ప్రావీణ్యం ఉంటే క్షేత్రస్థాయి సహాయకులు(ఎఫ్‌సీవో), జిల్లా స్థాయి సమన్వయకర్త(డీసీవో), బిందుసేద్యం పరికరాల కంపెనీని నిర్వహించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

● **ఏఏ పరికరాలంటే:** స్కీన్‌ఫిల్టర్, శ్యాండ్‌ఫిల్టర్, హైడ్రోసైక్లో ఫిల్టర్, లెటరల్, గేట్‌వాల్వ్, ఎయిర్‌వాల్వ్, ప్రెస్, యాసిడ్‌ట్రీట్‌మెంటు, పీవీసీ పైపులైన్లు వంటి పనులు చేపడుతున్నారు.

మొదటి బృందంలోనే శిక్షణ



కుటుంబ పరిస్థితుల కారణంగా ఉన్నత విద్య చదవలేకపోయా. పదో తరగతి వరకు చదివాను. ఉపాధి పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషించా. పొలంలో పరికరాలను అమర్చడానికి ఓ కంపెనీ ప్రతినిధి వచ్చాడు. చదువుకున్నవారు ఎవరైనా ఉన్నారా అని నన్నే అడిగారు. ప్రభుత్వమే ఉపాధి అవకాశం కల్పిస్తోందని చెప్పాడు. తక్షణమే పేరు రాయించా. మొదటి బృందంలోనే శిక్షణ తీసుకున్నా. ఉపాధికి మార్గం దొరికింది.

- రామాంజనేయనాయక్, ఎంఐటీ, శిర్పి, బెళుగుప్ప

చక్కటి అవకాశం



డిగ్రీ వరకు చదువుకున్నా. పొలం పనులు చేస్తున్నా. అయితే పొలంలో బోర్లు వేసినా నీరు పడలేదు. దీంతో వ్యవసాయం కష్టంగా మారింది. ఉపాధి మార్గం వేటలో పడ్డా. డ్రిప్‌లో టెక్నిషియన్‌గా తీసుకుంటున్నారు. ఉచిత శిక్షణ ఇస్తున్నారని తెలుసుకున్నా. వెంటనే అధికారులను ఆశ్రయించా. నెల రోజుల్లో సాంకేతికపరంగా అన్ని నేర్చుకున్నా. ఒకరిపై ఆధార పడకుండా సొంత కాళ్లపై నిలబడే అవకాశం కల్పించారు. మరింత స్థాయికి ఎదగాలన్నదే లక్ష్యం. **- తిప్పేస్వామి, ఎంఐటీ, గొడిసెలపల్లి, డి.హీరేహాళ్**

రైతుకు సేవచేసే భాగ్యం



ఉపాధి కోసం అనంతపురం వచ్చా. అన్వేషణలో పడ్డా. సరైన పని దొరకలేదు. డ్రిప్ సామగ్రిని ఏర్పాటు చేసే ఉద్యోగం ఇస్తారు.. చేరుతావా అంటూ గ్రామానికి చెందిన రైతు ఫోన్ చేసి, పలానా కార్యాలయంలో కలవమని చెప్పారు. అంతే ఏపీఎంఐపీ పీడీ కార్యాలయంలో కలిశా. శిక్షణ తీసుకుంటున్నా. రైతుకు సేవ చేసే భాగ్యం కలిగింది. ఉపాధికి మార్గం దొరికింది. పనికితగ్గ ఆదాయం వస్తుంది.

- రామకృష్ణ, కుందుర్పి

నిరీక్షణ తప్పింది

గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతి చదివి, నిరుద్యోగులుగా ఉన్న యువతకు బిందుసేద్యంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. 120 మంది నాలుగు బృందాలుగా విభజించాం. ఒక్కోసారి 30 మంది చొప్పున శిక్షణ కాలంలో భోజనం, వసతి సౌకర్యాలు ఉచితంగా కల్పిస్తున్నాం. ఇప్పటికే మూడు బృందాలు 90 మంది యువతకు శిక్షణ పూర్తి చేసి పొలాల్లో పాఠాలు నేర్పుతున్నాం. సాంకేతిక పరంగా మెలకువలు నేర్చుకుంటున్నారు. గతంలో సిబ్బందిలేక నెలల తరబడి రైతులు నిరీక్షించేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి లేదు. సామగ్రి మంజూరే ఆలస్యం. మూడ్రోజుల్లో పొలాల్లో అమర్చుతున్నారు.

- వెంకటేశ్వర్లు, సూక్ష్మ పథక సంచాలకులు, ఏపీఎంఐపీ

నేడు మీకోసం రద్దు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే మీకోసం సమస్య పరిష్కార వేదికను రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి మల్లీశ్వరీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్, జేసీ, ఇతర జిల్లా అధికారులు ఎవరు అందుబాటులో ఉండరు. ప్రజలు వ్యయప్రయాసలకోర్చి ఎవరూ రావద్దు. తిరిగి ఈనెల 21న సోమవారం మీకోసం నిర్వహిస్తామని, ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించుకోవాలని డీఆర్వో విజ్ఞప్తి చేశారు.



వంకర బుద్ధి!

పట్టణంలోని పొట్టిశ్రీరాములు కూడలి నుంచి కళాజ్యోతి కూడలివైపు వెళ్లే ప్రధాన రహదారిపై కంకర వేశారు. పీఆర్‌టీ వీధిలో సీసీ రహదారి నిర్మాణం కోసం కంకరను నడిరోడ్డుపై నిల్వచేశారు. రెండు రోజులుగా వాహనచోదకులు, పాదచారులు ప్రమాదభరితంగా వెళుతున్నారు. రాత్రివేళ ఈ రహదారిలో వెళ్లే భారీ వాహనాల డ్రైవర్లు రహదారిపై ఉన్న కంకరను చూసి మరో రహదారి నుంచి వెళుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి తీసుకువచ్చిన కంకరను రహదారికి ఒకవైపు నిల్వ చేసుకోకుండా ప్రధాన రహదారిపై వేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు రహదారిపై కంకర నిల్వ చేయకుండా ప్రమాదాలు జరగకుండా చూడాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ధర్మవరం**

కియా పరిశ్రమ జిల్లాకు వరం

పెనుకొండ, న్యూస్‌టుడే: కియా కార్ల పరిశ్రమ అనంతపురం జిల్లాకు వరమని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. ఆదివారం పెనుకొండ మండలంలోని ఎర్రమంచి పొలంలో కియా కార్ల పరిశ్రమ కోసం భూమిని చదును చేసే పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందితో చర్చించి పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ కియా కార్ల పరిశ్రమ పూర్తి అయితే జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని చెప్పారు. 600 ఎకరాల విస్తీర్ణంలో ఐదు విడతల్లో భూమి చదును చేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు ఫేజ్‌లలో పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన గడువుకు ముందే పూర్తయ్యే పరిస్థితి కనబడుతోందన్నారు. 300 ఆధునిక యంత్రాలను ఉపయోగించి, 500మంది నిత్యం ఇక్కడ పని చేస్తున్నారని తెలిపారు. కార్ల పరిశ్రమ ఏర్పడితే, అందుకు అనుబంధంగా మరో 60 కంపెనీల వరకు జిల్లాకు రానున్నాయని చెప్పారు. దీంతో పెనుకొండ ప్రాంతంతోపాటు, జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. మంత్రి వెంట తెదేపా నాయకులు ఎల్.నారాయణచౌదరి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాసులు, మాజీ సర్పంచి దత్తాత్రేయ, మావటూరు గోపాల్ తదితరులు ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న మంత్రి పరిటాల సునీత, తదితరులు

శిరస్త్రాణం ధరించకపోతే చర్యలు

అనంతనేరవార్తలు, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఈ వారం శిరస్త్రాణం ధరించకపోయినా, చరవాణిలో మాట్లాడుతూ వాహనాన్ని నడుపుతూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారంలో చేపట్టిన కార్యక్రమాలు కొనసాగిస్తూ ప్రస్తుత వారంలో శిరస్త్రాణం, ఫోన్ మాట్లాడటం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళ్లడం వంటి నేరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆటోలలో సామర్థ్యాన్ని మించి ప్రయాణికులకు తీసుకెళ్లినా కేసులు నమోదు చేస్తామన్నారు. అధిక లోడుతో వెళ్లే ఆటోలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు తెలిపారు. కారుల్లో వెళ్లే ప్రయాణికులు డ్రైవర్‌తో సహా సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. గత వారం 18,928 వాహనాలను తనిఖీ చేశారు. నంబరు లేని ద్విచక్ర వాహనాలు 2,327పై కేసులు నమోదు చేశారు. అధిక లోడుతో వెళ్తున్న ఆటోలు 2,246, ద్విచక్ర వాహనంపై ముగ్గురు వెళుతూ 2,279 మంది పట్టుబడ్డారు. వీరిందరికీ జరిమానాలు విధించారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన 4,714 మందిపై కేసులు నమోదు చేశారు. సీటు బెల్టు ధరించాలని ఆదేశించారు.

సేద్యపు కుంటకు జలకళ

పామిడి, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షానికి రైతుల పొలాల్లో తవ్వించిన నీటి నిల్వ కుంటలు నిండి నీటితో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు- ప్రగతి కార్యక్రమంలో భాగంగా స్థానిక 44వ జాతీయ రహదారికి పక్కనే ఉన్న పామిడి మండలంలోని కాళాపురం రెవెన్యూ పొలంలో సేద్యపు కుంట తవ్వకానికి భూమిపూజ చేసి ప్రారంభించారు. నాడు ఆయన ప్రారంభించిన సేద్యపు కుంట నేడు వర్షపు నీటితో నిండి కళకళలాడుతోంది. దీన్ని ఎంపీపీ సుమిత్రమ్మ పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు.



నీటితో కళకళలాడుతున్న కుంట వద్ద ఎంపీపీ సుమిత్రమ్మ

మీ ఇంట్లో శుభకార్యమా?
పుట్టినరోజు, వివాహము, పదవీ విరమణ వంటి శుభసందర్భాలకు ఇప్పుడు తక్కువ ఖర్చుతో ఈనాడు లో ప్రకటనలకు సంప్రదించండి.
Cell: 8008001642
9000766043, 9989997628
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

హిందూపురం





బోర్ల వద్ద ట్యాంకర్లు

అవసరాలు కొండంత..
అందుతోంది గోరంత

☛ పీఏబీఆర్ పథకం లీకేజీలమయం ☛ ఎండిపోతున్న బోర్లు ☛ పురం వాసులకు తప్పని నీటి కష్టాలు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: దాహార్తితో హిందూపురం వాసులు అల్లాడిపోతున్నారు. చాలా ప్రాంతాల్లో ఇరవై రోజులైనా నీళ్లు అందక పోవటంతో మహిళలు రోడ్డెక్కుతున్నారు. నెలరోజుల్లో అనేక బోర్లు ఎండిపోగా పీఏబీ ఆర్ నుంచి కేవలం 8 రోజులు మాత్రమే నీళ్లందాయి. పట్టణంలో జనాభా 1.6 లక్షల మంది ఉన్నారు. రోజుకు 16 మిలియన్ లీటర్ల నీళ్లు అవసరం. ఇతరత్రా అవసరాలకు మరో 4 మిలియన్ లీటర్లు కావాలి. పట్టణానికి 20 కి.మీ. పరిధిలోని గ్రామాల నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకొస్తున్నా కనీసం 4 మిలియన్ లీటర్లు కూడా అందుబాటులోకి రావటంలేదు.

ఇవీ లెక్కలు...

పీఏబీఆర్ నుంచి సగటున 2.5 మిలియన్ లీటర్లు సరఫరా అవుతున్నాయి. మున్సిపాలిటీకి చెందిన బోర్లలో దాదాపు 0.5 మిలియన్ లీటర్లు లభ్యమవుతున్నాయి. 60 ప్రైవేటు ట్యాంకర్లను అద్దెకు తీసుకొని, రోజూ 300 ట్రిప్పులు అందిస్తున్నారు. ఇది దాదాపు మిలియన్ లీటర్లు ఉంటాయి. మున్సిపాలిటీ మొత్తంగా కలిపి రోజుకు 4 మిలియన్ల లీటర్లు అందుతోంది. పట్టణంలో దాదాపు 300 ప్రైవేటు ట్యాంకర్ల వారు రోజూ 800 ట్రిప్పుల నీటిని విక్రయిస్తున్నారు. అది దాదాపు 4 మిలియన్ లీటర్ల వరకు ఉంటోంది. మరో 12 మిలియన్ల లీటర్ల కొరతను ప్రజలు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా మున్సిపాలిటీకి గతంలో 300 బోర్లు ఉండేవి. వాటిసంఖ్య నేడు 80కి చేరింది. ఈ ఏడాది ఏకంగా 50 ఎండిపోయాయి. కేవలం 20 బోర్లలో మాత్రమే పూర్తిస్థాయిలో నీళ్లు వస్తున్నాయి. వెయ్యి అడుగులు తవ్వినా నీరు పడని పరిస్థితి కనిపిస్తోంది. మున్సిపాలిటీ తరపున గత ఏడాది దాదాపు రూ.50 లక్షలు వెచ్చించి 40 బోర్లు తవ్విస్తే మొదట్లో కొంత నీరు వచ్చినా ఇప్పుడు పూర్తిగా అడుగంటాయి. పట్టణ ప్రజలు సగటున ఏడాదికి ట్యాంకర్లకు చెల్లిస్తున్న మొత్తం రూ.25 కోట్ల వరకు ఉంటోంది. ఈ నీటిని కేవలం అవసరాలు తీర్చుకోవడానికి మాత్రమే ఉపయోగిస్తున్నారు. తాగడానికి తప్పనిసరిగా శుద్ధిచేసిన నీటిని క్యాన్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ఇది రోజూ దాదాపు రూ.10 లక్షల వరకు ఉంటోంది. అంతా కలిపి ఏడాదికి రూ.60 కోట్లు ఖర్చవుతోంది.

సాగని మరమ్మతులు

పట్టణానికి ప్రస్తుతం పీఏబీఆర్ నుంచి నీటి సరఫరా తప్ప మరో మార్గం లేదు. లీకేజీలను సరిచేసి, రోజూ 10 మిలియన్ లీటర్లు సరఫరా జరిగేలా చూడటానికి ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేకంగా చొరవ తీసుకొని పైపులైన్ మరమ్మతులకు రూ.28 కోట్లు విడుదల చేయించారు. పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఇవి పూర్తయితే సమస్యకు కొంత పరిష్కారం లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం గత ఏడాది నీటి సరఫరాకు రూ.4.62 కోట్లు మంజూరు చేసింది. ఈ సంవత్సరం రూ.5.2 కోట్లు ఇచ్చింది. నిధులు ఉన్నా నీళ్లు అందుబాటులో లేకపోవడంతో సమస్య తీవ్రరూపం దాల్చుతోంది.

పైపులైన్ పనులకు టెండర్లు

ప్రకృతి కరుణించకపోవడంతో పట్టణంలో నీటి సమస్య విపరీతంగా పెరిగిపోయింది. పరిష్కారానికి అన్ని ఏర్పాట్లు చేయిస్తున్నాను. ట్యాంకర్ల ద్వారా సరఫరాకు రూ.5 కోట్లు మంజూరు చేయించాను. పీఏబీఆర్ నుంచి రోజూ తప్పనిసరిగా నీళ్లు వచ్చేలా చర్యలు తీసుకొంటాను. పీఏబీఆర్ మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశాలిచ్చాను. సమస్య శాశ్వత పరిష్కారానికి గొల్లపల్లి నుంచి రూ.194 కోట్లతో పైపులైన్ పనులకు టెండర్లు పిలిచాము. త్వరలో పనులు ప్రారంభిస్తాము.

-ఎమ్మెల్యే బాలకృష్ణ




ఎండిపోయిన బోరు



నీటి కోసం నిరీక్షణ

ఘనంగా కుంభాభిషేకం



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిలమత్తూరు పంచాయతీ ఎర్రకొండ అటవీప్రాంతంలో కొలువైన పొలిమిరాజులు ఆలయంలో కుంభాభిషేకం ఘనంగా జరిగింది. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తొలుత స్వామివారికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరిగాయి. వర్షాలు బాగా కురవాలని కుంభాభిషేకం చేయించినట్లు భక్తులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

హిందూపురం అర్బన్: గుడ్డం రంగనాథస్వామి ఆలయ గిరి ప్రదక్షిణ ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధలతో జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులను రథంపై ఉంచి ప్రత్యేకపూజల అనంతరం గిరి ప్రదక్షిణ చేశారు. భక్తులు గోవిందనామస్మరణతో ముందుకుసాగారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు మోహన్, కమిటీ ప్రతినిధులు రూపలేఖ, ఆలయ అర్చకులు గోవిందశర్మ, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మరథోత్సవానికి అంకురార్పణ

హిందూపురం అర్బన్: వేణుగోపాలస్వామి బ్రహ్మరథోత్సవం ఆదివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు అభిషేకర్చనలు, ప్రాకారోత్సవం, సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయకమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం ఆలయంలో ప్రాకారోత్సవం, హనుమత్ వాహనం, గజవాహనంపై స్వామివారిని ఊరేగించనున్నట్లు ఆలయకమిటీ పేర్కొంది.

ఘనంగా ఆడిపూరం ఉత్సవం

ఎస్ఎస్ మిల్లు(హిందూపురం గ్రామీణం), న్యూస్‌టుడే: కిరికెర ఎస్ఎస్‌మిల్లు పరిధిలో వెలసిన ఓంశక్తి మాత దేవాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం ఆడిపూరం గంజి ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ పుష్పాలు వెండి ఆభరణాలతో విశేషంగా అలంకరించారు. అమ్మవారికి మంగళద్రవ్యాలు సమర్పించారు.



ఉత్సవానికి తరలివస్తున్న భక్తులు

15 నుంచి రైల్వే గ్రామసభలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో రాయదుర్గం నుంచి తుమకూరు వరకు ఏర్పాటు చేస్తున్న రైల్వే నిర్మాణానికి సేకరించిన భూముల రైతులతో 15 నుంచి మూడురోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిలాల్‌నాయక్ తెలిపారు. మూడు రోజుల్లో వివరాలు సేకరించాలనే ఉద్దేశంతో నాలుగు రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఆర్ఐలు నారాయణస్వామి, సుజాత, గుడిబండ ఆర్ఐ వెంకటరాముడు, మడకశిర ఉప తహసీల్దార్ శ్యామలను నియమించామన్నారు. రైతులు గ్రామసభల్లో అధికారులకు ఆధార్, పాస్‌పుస్తకం, ఖాతానంబర్లు, రేషన్‌కార్డుల నకళ్లను అందజేయాల్సి ఉంటుందన్నారు. రైల్వే నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులు గమనించి గ్రామ సభలకు హాజరు కావాలన్నారు.

ఇద్దరికి గాయాలు

కమ్మయ్యగారిపల్లి(చిలమత్తూరు): మండల పోలీస్‌స్టేషన్ పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ కమ్మయ్యగారిపల్లిలో ద్విచక్రవాహనం ఢీకొని చిన్నారికి గాయాలయ్యాయి. ఎస్ఐ జమాల్‌బాషా వివరాల మేరకు... కమ్మయ్యగారిపల్లికి గ్రామానికి రఘువీరారెడ్డి(14) అనే విద్యార్థి వినాయక చందా వసూలుకు గోరంట్ల రోడ్డుపై వెళ్లాడు. అదే సమయంలో చిలమత్తూరు నుంచి గోరంట్లకు వెళ్లుతున్న ద్విచక్రవాహనదారుడు రఘువీరారెడ్డిని ఢీకొన్నాడు. ద్విచక్రవాహనదారుడు అశోక్‌కుమార్‌రెడ్డి, రఘువీరారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వినాయకచందా అంటూ రోడ్డుపై డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

ఎవరి దారి వారిదే!
నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్ల మధ్య విభేదాలు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం నియోజకవర్గంలో తెలుగుతమ్ముళ్ల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఏడాది పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకునిగా పనిచేసిన వ్యక్తి అరాచకాలు శృతి మించటంతో స్థానిక నాయకులు ఒక్కటై సాగనంపారు. అనంతరం పార్టీ ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న కృష్ణమూర్తిని పురంలో రాజకీయాలను చక్కదిద్దేందుకు, పార్టీ పురోగతికి చర్యలు తీసుకొనేందుకు పీఏగా తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన వివిధ పనులపై విజయవాడలో ఉన్నారు. ఈ నేపథ్యంలో పలు సమస్యలపై పురంలోని ఎమ్మెల్యే స్వగృహానికి వచ్చేవారికి సమాధానం చెప్పేవారు లేరు. పార్టీపరంగా సమస్యలు తలెత్తినప్పుడు సమన్వయకర్త కృష్ణమూర్తి పరిష్కరిస్తూ వచ్చారు. అనారోగ్యంతో ఆయన సొంతూరికి వెళ్లారు. ఇక ఆయన రారని కొందరు తెదేపా నాయకులు ప్రచారం చేస్తున్నారు. స్థానికంగా ఉన్న నాయకులు తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో సమస్యలు విన్నవించేందుకు వెళ్లినవారికి ఎమ్మెల్యే పేరు చెబుతుండటంతో ద్వితీయశ్రేణి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అసంతృప్తితో వెనుతిరుగుతున్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వచ్చినప్పుడు హడావుడి చేసే నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపటంలేదు. ఇప్పటికే లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో తెలుగు తమ్ముళ్ల మధ్య అంతరం పెరిగింది. వారిని ఏకతాటిపైకి తీసుకురావాల్సి ఉంది. బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులు, మాజీ ఎమ్మెల్యేలు సిసి వెంకట్రాముడు, అబ్దుల్‌ఘనితోపాటు సీనియర్ నాయకులు జేఈ వెంకటస్వామి, అంబికా లక్ష్మీనారాయణ, నాగరాజు, షఫీవుల్లా తదితరులు తమకెందుకులే అన్నట్లు ఉంటున్నారు. హిందూపురం మున్సిపాలిటీలో ఛైర్‌పర్సన్, కమిషనర్‌కు మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ఆ ప్రభావం పట్టణ అభివృద్ధిపై పడుతోంది.

పనుల కోసం పోటీ...

నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు వివిధ విభాగాల కింద రూ.5 కోట్ల వరకు పనులు వచ్చాయి. నాయకులు, అనుచరులు వాటిని దక్కించుకొనేందుకు పడుతున్న తాపత్రయం పార్టీ కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లడంలో చూపడం లేదు. ఎన్టీఆర్ గృహాలు, సిమెంటు రహదారులను తమ అనుచరులకు కట్టబెట్టేందుకు నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. విభేదాలు మాని, నియోజకవర్గంలో పార్టీని చక్కదిద్దాలని శ్రేణులు కోరుతున్నాయి.

విద్యార్థులకు తెలుగు పద్యపఠన పోటీలు

హిందూపురం అర్బన్,న్యూస్‌టుడే: తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కృతి ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ, తపన సాహిత్యవేదిక, శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల సాహితీ సంస్థలు సంయుక్తంగా పద్యపఠన పోటీలు నిర్వహిస్తున్నారు. 8, 9, 10వ తరగతుల విద్యార్థులు అర్హులని, సుమతి, వేమన శతకాల నుంచి పద్యపఠన పోటీలు ఉంటాయన్నారు. 22న చిలమత్తూరు, లేపాక్షి, పరిగి మండలాలకు చెందిన విద్యార్థులకు మండల కేంద్రాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, 23న హిందూపురం గ్రామీణ మండలాల వారికి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో, 23న పట్టణానికి చెందిన వారికి ఎంజీఎం పాఠశాలలో పోటీలు ఉంటాయన్నారు. రోజూ ఉదయం 11:30కు ప్రారంభమవుతాయన్నారు. ఒక్కో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని, ప్రతి మండలం నుంచి ఐదుగురిని ఎంపిక చేస్తామన్నారు. ప్రతిభావంతులకు 29న తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 3గంటలకు ఎంజీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే సమావేశంలో బహుమతులు అందించనున్నట్లు వివరించారు.

ఈనాడు దినపత్రిక కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959615689 8008001778
ఈనాడు దినపత్రికలో ప్రకటనలు (యాడ్స్) ఇవ్వదలచినవారు ఈనాడు ఏజెంటును కానీ, ఈ నెంబరుకు ఫోన్ చేయండి 8008001642 9000766043
1800-425-8888 ఈనాడు టోల్ ఫ్రీ కు ఉచితంగా ఫోన్ చేయండి
ప్రతిరోజూ ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు

యోగా శిక్షణ ప్రారంభం

హిందూపురంగ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక నానెప్పనగర్‌లోని గాయత్రి దేవస్థానంలో శ్రీసత్యసాయి మండలి ఆధ్వర్యాన భిక్షమయ్య గురూజీ పర్యవేక్షణలో ఆదివారం ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు కొనసాగుతాయి. ధ్యానం, యోగాసనాలపై శిక్షణ ఇస్తామని శ్రీను, నాగచంద్రిక తెలిపారు.

హిందూపురం

మో'డల్' కాలనీ

- అధ్వానంగా రహదారులు
- ముందుకుసాగని మురుగు


ఇళ్ల మధ్య చెత్తాచెదారం, కంపచెట్లు

మోడల్ కాలనీ(హిందూపురం), న్యూస్‌టుడే: పట్టణానికి శివారున ఉన్న మోడల్‌కాలనీలో వసతులులేక జనం ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పేదలకు అన్ని రకాల సేవలు ఒకేచోట అందుబాటులో ఉండాలన్న లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అప్పట్లో మోడల్‌కాలనీ 1, 2 ఏర్పాటు చేశారు. సీసీ వెంకటరాముడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పలువురు పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. డీఎఫ్‌ఐడీ నిధులు రూ.4.60 కోట్లు వెచ్చించి అక్కడ రహదారులు, కాలువలు ఏర్పాటు చేశారు. వందలాది మందికి అప్పట్లో పట్టణ గృహ నిర్మాణ పథకంకింద ఇళ్లు నిర్మించారు. కాలనీ ఏర్పాటై మూడు దశాబ్దాలు కావస్తున్నా నేటికీ కనీస సౌకర్యాలకు నోచుకోవడంలేదు.

చర్యలు తీసుకొంటాం..

మోడల్‌కాలనీలో సమస్యలు మా దృష్టికి వచ్చాయి. స్వయంగా పరిశీలించి పరిష్కార చర్యలు చేపడతాము. తాగునీటిని ట్యాంకర్ల ద్వారా అందిస్తున్నాం. ప్రజలకు సమస్య లేకుండా చూస్తాము.

-విశ్వనాథ్, మున్సిపల్ కమిషనర్, హిందూపురం

అన్నింటికీ నీరు కొనాల్సిందే

కాలనీ 1, 2లలో 5 వేల కుటుంబాల వరకు ఉన్నాయి. అందరూ నిరుపేదలే. కాలనీ ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో నీరందలేదు. అన్ని అవసరాలకు నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఒక్కొక్కటి రూ.400 చొప్పున 50 ట్యాంకర్ల వరకు కొంటున్నారు. ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ఫలితం లేకుండాపోయింది. మున్సిపాలిటీ నుంచి పది, పదిహేను రోజులకు ఒకసారి నీరు వదులుతున్నా కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి. ఎన్నికల సమయంలో కాలనీవాసుల్లో ఆశలు గుప్పిస్తున్న నాయకులు ఆ తరువాత పట్టించుకోవటంలేదు.

రోడ్లపైకి మురుగు..

కాలనీలో ఎటు చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రధాన కాలువకు అంతర్గత కాలువలు ఏర్పాటుచేసినా వాటిని అనుసంధానించకపోవటంతో మురుగు రోడ్లపైకి చేరుతోంది. దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీ మధ్యనున్న ఉద్యానవనం బాగోగులను పట్టించుకోకపోవటంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.

వీధి దీపాలేవి?

కాలనీకి బస్సు సౌకర్యం లేదు. ఆటోలే దిక్కు. పనులకెళ్లి రాత్రిపూట ఆలస్యమైతే కష్టాలు చెప్పనలవి కావు. అత్యవసరమైతే ఆటోవాలాలు అడిగినంత ఇచ్చుకోవాల్సిందే. పూర్తిస్థాయిలో వీధి దీపాలు లేకపోవటంతో కొన్ని వీధులు చీకట్లోనే మగ్గుతున్నాయి. రోడ్లు గంతలమయంగా ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారుల పక్కన తుమ్మచెట్లు విపరీతంగా మొలిచాయి. దొంగల భయం కూడా అధికంగా ఉంది.


నిరుపయోగంగా ఉద్యానవనం

కావలెను
హిందూపురం పట్టణంలోని 'సాగర్ రెసిడెన్సి' నందు పనిచేయుటకు రూమ్‌బాయ్స్ కావలెను.
సంప్రదించండి:
సాగర్ రెసిడెన్సి
అంబేద్కర్ సర్కిల్, హిందూపురం.
08556 - 227744

కూరగాయల ధరలు(కిలో/రూ.ల్లో)(నిన్నటివి)

వంకాయ 20-30, మిరప 60-70, బీరకాయ 40, గోరుచిక్కుడు 30, బెండకాయ 30, బీన్స్ 40, టమోటా 40, ముల్లంగి 30, కోస్ 20, కాలీఫ్లవర్(ఒకటి) 20, మునక్కాయలు 60, ఉల్లిపాయలు 40, వెల్లుల్లి 80, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్ 40, కాకర 60, క్యారెట్ 60, సొరకాయ 30, క్యాప్సికమ్ 40, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 100, గుమ్మడికాయ 40, దొండకాయ 40, బఠాణి 100, చిక్కుడు 40, పొట్లకాయ 40.

నిత్యావసర వస్తువులు(కిలో/రూ.ల్లో)

బియ్యం(సన్నవి) 48, పెద్దబియ్యం 35, రాగులు 40, ధనియాలు 80-110, కందిపప్పు 60-70, పెసళ్లు 120, పెసరబ్యాళ్లు 130, బియ్యపుపిండి 35, జొన్నలు (తెల్లవి) 22, సజ్జలు 20, సెనగలు 80, బెల్లం 50-60, మంచినూనె(వేరుసెనగ) 102, పామాయిల్ 80, గోధుమపిండి 25, గోధుమరవ్వ 50, సెనగపప్పు 75, ఉద్దిపప్పు 120, చక్కెర 42, మైదాపిండి 15, ఎండుమిర్చి 60, అలసందులు 50, ఆటుకులు 40, రాగిపిండి 45.

బస్సు డ్రైవర్‌పై దాడి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: బస్సు డ్రైవర్‌పై యువకులు దాడి చేశారు. ఆయన పరిస్థితి విషమంగా మారటంతో బెంగళూరుకు తరలించారు. స్థానికుల కథనం మేరకు... హిందూపురం నుంచి కర్ణాటకలోని చిక్కబళ్లాపురానికి ఓ ప్రైవేటు బస్సు తిరుగుతుంటుంది. శనివారం బస్సు హిందూపురం నుంచి చిలమత్తూరుకు చేరుకోగానే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దిగువబస్టాండ్‌లో దిగాల్సి ఉండగా ఎగువ బస్టాండ్‌లో ఆపారు. ఈ విషయాన్ని ఆయన స్థానిక యువకులకు తెలిపారు. ఆదివారం సదరు యువకులు కాపుకాసి బస్సు రాగానే లోనికెళ్లేందుకు ప్రయత్నించారు. ప్రయాణికులు దిగేవరకు వేచి ఉండాలని డ్రైవర్ కోరారు. ఇదే విషయమై వారి మధ్య మాటమాట పెరిగింది. డ్రైవర్‌పై దాడి చేయటంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. హిందూపురంలో ప్రథమ చికిత్స అనంతరం బెంగళూరు ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ జమాల్‌బాషాను వివరణ కోరగా ఇంతవరకు ఫిర్యాదు అందలేదన్నారు. ఫిర్యాదు వస్తే వెంటనే కేసు నమోదు చేస్తామన్నారు.


బస్సెక్కేందుకు పోటీపడుతూ...


బస్సు నిండిపోవడంతో వేచివున్న ప్రయాణికులు


కిక్కిరిసిన బస్టాండ్!

వరుస సెలవులతో పురంలోని బస్టాండ్ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. దూరప్రాంతాలకు బయలుదేరేవారు బస్సులు లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపడంలో అశ్రద్ధ వహించడంతో ప్రయాణికులు కర్ణాటక ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు.

–చిత్రాలు: ఈనాడు, హిందూపురం

శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు
Twins


A.హారణ్య A.హావిష
బాలాజీనగర్, హిందూపురం.
శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా యావత్ భారతదేశం పండుగలా జరుపుకొనే శ్రీకృష్ణ జయంతి రోజున ఆ సర్వజగత్ రక్షకుని దివ్య ఆశీస్సులు మా చిన్నారులకు ప్రసాదించాలని కోరుకుంటూ..
మరియు ప్రజలందరికి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలతో...
తాత: వెంకటేశ్వర్లు, Rtd. టీచర్, - అవ్వ: శాంతమ్మ, Rtd. టీచర్
నాన్న: G.N.ఉమేష్ Software Engineer (USA) - అమ్మ: దివ్యశ్రీ

గోకులాష్టమి శుభాకాంక్షలు

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గోకులాష్టమి (కృష్ణాష్టమి) శుభాకాంక్షలతో...

ఆర్.మునీంద్ర
Proprietor
Cell: 9989137007
GOKUL BAR & RESTAURANT
Penukonda Road, HINDUPUR - 515 201.

కృష్ణాష్టమి శుభాకాంక్షలు

సమస్త ఉపనిషత్తుల సారాంశం భగవద్గీతను మనకు ప్రసాదించి కృష్ణ భగవానుడి జన్మదినం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా యాదవ కుల బాంధవులకు, కుల పెద్దలకు, సోదర సోదరీమణులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు.
MARUTHI BUILDER & DEVELOPERS
07013181648, 07892112268


MARUTHI SMRITHI GOLDEN CITY
MARUTHI GREEN CITY
MARUTHI LAYOUT
Bangalore Road, New Angelo ITI, Hindupur

MARUTHI SANDLE CITY
Near Viduraswatham, Gworibidanur, KARNATAKA

జి.ఎన్.వెంకటరాములు యాదవ్
అఖిలభారత రాష్ట్రయాదవ సంఘం కార్యదర్శి,
వీవర్స్ కాలని, హిందూపురం. సెల్: 9440505968

CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

సత్యదేవ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. నెలకు 20 వేలు పైగా ఆ॥, ముడిసరుకు ఇచ్చి తయారైనవి కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్. ✆ 98854 36759.

ప్రముఖ ఇంజిన్ ఆయిల్ కంపెనీకి జిల్లాల డిస్ట్రిబ్యూటర్లు & ఏరియాల వారీగా డీలర్లు కావలెను. www.mjracer.com ✆ 97044 43788/ 78938 89882.

థర్మాకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారుచేయు మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు పైగా ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం॥, ఉప్పల్, HYD. ✆ 95738 47145.

PACKERS & MOVERS

గౌరిప్రియ ప్యాకర్స్ & మూవర్స్, Jesus Nagar, ATP. మీరు ఇల్లు మారుతున్నారా? లోకల్ + All Over India ఎక్కడికైనా మీ ఫర్నీచర్ Shift చేయబడును. ✆ 7680903974.

EDUCATION

COACHING CENTRES

CA-CPT/IPCC కోచింగ్. CA Faculty (35 years Experienced) ఆధ్వర్యంలో CA-CPT/IPCC, ICMA Foundation & Inter Fail అయిన విద్యార్థులకు Study Hours, Daily Tests & Grand Test & కోచింగ్‌కు అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్ర॥ సాయిస్నేహ అకాడమి, రాజురోడ్డు, అనంతపురం. సెల్: 9849854875.

Inter Chemistry /Physics Practicals Classes. 20% Discount for 1st to enrolled Students. Con: 8919407094, 9948439451.

HEALTH CARE

షుగర్, బి.పి., గుండెకు ప్రత్యేకముగా చూడబడును. Master Health Check @ 3500 రూ. 2D Echo, TMT, X-Ray, ECG అన్ని పరీక్షలు డాక్టర్ కన్సల్టెన్సీ. అమృత హాస్పిటల్, సాయినగర్ 1st Cross, ATP. 9885161342.

REAL ESTATE

గుంటూరు సిటీ, రాజధాని ప్రాంతంలో ఇండ్లు, స్థలాలు, భూములు, అపార్టుమెంట్ ఫ్లాట్స్, జనచైతన్య ప్లాట్లు అ॥ కో॥ను వాయిదాల పద్ధతిపై స్థలం కో॥కు సంప్ర: 98490 97787.

HOUSE FOR SALE

ATP కళ్యాణదుర్గం రోడ్డు జొన్నా ఐరన్‌మార్ట్ ఎదురుగా గల కాలనీల మధ్యలో 30', 25' వెడల్పు గల తారు రోడ్లు, ఓవర్‌హెడ్ ట్యాంక్‌తో అన్ని సౌకర్యాలతో లే అవుట్‌లో 100% వాస్తుతో మోడ్రన్ Elevetionsతో కొత్తగా నిర్మించబడుతున్న 50 ఇండ్ల (Row Houses) గృహ సముదాయము. 9063552577, 9966146485.

PLOT FOR SALE

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడుముక్కలలోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

కళ్యాణదుర్గం పట్టణము నందు ఆర్.టి.సి. బస్టాండుకు అతి సమీపములో 2 1/2 (26x42) సెంట్ల బిట్లు అమ్మకానికి కలవు. కొద్ది ప్లాట్స్ మాత్రమే ఉన్నవి. సంప్ర॥ ✆: 9441764447, 8317698451.

DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, KIA మోటార్స్ దగ్గర BEL కి ఎదురుగా, సులభ చెల్లుబాటు సదుపాయముతో సంప్ర: 7676100009, www.royalprovince.com

అనంతపురం To బెంగళూరు వెళ్ళే N.H ప్రక్కన కమర్షియల్, రెసిడెన్షియల్ DTCP అప్రూవల్ కలిగిన ప్లాట్స్ తక్కువ ధరలో కలవు. cont: 7995060896.

JOBS

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడుముక్కల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో 26 మంది స్త్రీ/పు లు Urgentగా కావలెను. జీతం: 9,500+కమీషన్ 4,000 + ఫ్రీ రూమ్. అర్హత: 7th - డిగ్రీ (పాస్/ఫెయిల్) 32 సం॥లోపు వారు సంప్ర. సింధు ప్రమోషన్స్, సాయినగర్ 1వ క్రాస్, సిద్ధార్థ చెస్ట్‌కేర్ ఎదురులైన్‌లో, అనంతపురం. 8374891734.

హోటల్ నందు టిఫిన్‌మాస్టర్, సౌత్‌ఇండియన్ దోసామాస్టర్ మరియు అసిస్టెంట్స్ అనుభవం కల్గినవారు వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9177822472, 8886688442, 45.

అనంతపురం, కదిరి, హిందూపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం, తాడిపత్రిలలో తేజ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ సంప్ర॥ తేజ షోరూం, opp. ఎంజి బ్రదర్స్, బళ్లారి బైపాస్ రోడ్డు, అనంతపురం. ✆: 9966170981, 7729990230.

గ్రామీణ నిరుద్యోగ యువతీ/యువకులకు శుభవార్త 10th పాస్ ఆపైన విద్యార్థులకు ఉచిత శిక్షణతో కూడిన ఉపాధి కోర్సులు: 1.ఇన్వెంటరీ క్లర్క్, 2.హోటల్ మేనేజ్‌మెంట్, 3. రిటైల్, 4. ఆన్ ఆర్మడ్ సెక్యూరిటి గార్డ్స్ సంప్ర: శ్రీ టెక్నాలజీస్, హోసన్నామందిర్ ఎదురు, తపస్య బిల్డింగ్స్, గోరంట్ల, గుంటూరు. 77290 19019, 73373 63540.

అనంతపురం పట్టణం నందు టిఫిన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మాస్టర్స్ కావలెను. సెల్: 9441143515, 9440781259.

ప్రింటింగ్‌ప్రెస్ నందు పనిచేయుటకు మిషన్ ఆపరేటర్స్ కావలెను. అనుభవమును బట్టి జీతం. అనూ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కమలానగర్, అనంతపురం. 9440461355.

అనంతపురం Petrol బంక్‌లో పనిచేయుటకు పంపుబాయ్స్, గర్ల్స్ కావలెను. జీతం: 6 వేలు. అర్హత: 10th పాస్, లోకల్‌వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 7396778592, 9966712249.

శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ నందు పనిచేయుటకు మార్కెటింగ్‌లో అనుభవం కలిగిన డిగ్రీ, MBA అభ్యర్థులు కావలెను. Location ATP, కళ్యాణదుర్గం, హిందూపురం. 9177436888.

అనంతపురం హౌసింగ్‌బోర్డులోని బ్రాహ్మణుల ఇంటిలో ఉదయం మాత్రమే వంట చేయుటకు బ్రాహ్మణ వంట మనిషి కావలెను. సెల్: 9908405188.

DRIVERS

బెంగుళూరులోని ఎయిర్‌పోర్టునందు పనిచేయుటకు టాక్సీ బ్యాడ్జ్ కమర్షియల్ లైసెన్స్‌గల అనుభవంగల డ్రైవర్లు కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 73489 98216.

SECURITY GUARDS

రుద్రంపేట నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. అర్హత 10th P/F, ఎత్తు: 5.6 నగరవాసులు మాత్రమే సంప్రదించండి. Ph: 8341006131, పవన్.

మీ చిన్నారి పుట్టినరోజు ప్రకటనను ఈనాడు లో ఇవ్వండి

అనంతపురం జిల్లా పేజీలో B/W ప్రకటన కేవలం రూ. 500/- మాత్రమే

అనంతపురం జిల్లా లో కలర్ ప్రకటన రూ. 700/- మాత్రమే

Timings: 10 AM to 6 PM



Contact:
అనంతపురం: 9989997628, 8008709788, 8008111285, 8008554500
హిందూపురం : 9000766043, 8008001642
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

EENADU CLASSIFIEDS

5 లైన్ల ప్రకటన రూ. 230/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

: వివరాలకు :

అనంతపురం : 9989997628, 8008709788
హిందూపురం : 8008001642, 9000766043
ధర్మవరం : 8008001769
గుంతకల్లు : 8008709787
తాడిపత్రి : 9989997628
కదిరి : 9000766043

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అన్నాభిషేకం



పూజలు చేస్తున్న అర్చకులు

పంపనూరు (ఆత్మకూరు) న్యూస్‌టుడే: మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సర్ప రూప సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఆదివారం అన్నాభిషేకం కార్యక్రమాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు స్వామివారికి అభిషేకాలు, పాలాభిషేకాలు, అర్చనలు చేయించారు. గోశాల, నవగ్రహ మండపం, యాగ మండపంలో పలు రకాల హోమాలను నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పల్లకీసేవ, రథోత్సవాన్ని చేపట్టారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మహా మంగళహారతిని అందజేశారు. ఆలయంలోని అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండ్ర రామకృష్ణారెడ్డి, అన్నదాన కమిటీ ఛైర్మన్ సత్యరంగయ్య, అర్చకులు జయరామ్ శర్మ, కృష్ణశాస్త్రి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అన్నంతో అభిషేకించిన స్వామివారు

రైల్వే స్వచ్ఛత.. ప్రైవేటుకు అప్పగింత!

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్లలో పారిశుద్ధ్య పనులను ప్రైవేటు సంస్థకు అప్పగించడానికి రంగం సిద్ధం చేశారు. మొదటి విడతలో భాగంగా డివిజన్‌లోని ఏ తరగతి స్టేషన్‌లలో పరిశుభ్రత పనులను గుత్తేదారులకు అప్పగించడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. డివిజన్‌లోని రేణిగుంట, యాదగిరి స్టేషన్లలో ఇప్పటికే ప్రైవేటుకు అప్పగించారు. ప్రస్తుతం గుంతకల్లు, అనంతపురం, రాయచూర్, కడప స్టేషన్లలో స్వచ్ఛతను ప్రైవేటుకు కట్టబెట్టడానికి దస్త్రం సిద్ధం చేస్తున్నారు. స్టేషన్‌లో రోజూ ఎన్ని అడుగులు శుభ్రం చేయాలి. చెత్త తొలగింపు, రైల్వే కాలనీలో శుభ్రత తదితర పనులకు టెండర్లు ఆహ్వానించే పనిలో అధికారులు ఉన్నారు. నెల రోజుల్లోపు ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న రైల్వే పారిశుద్ధ్య కార్మికులను ఇతర స్టేషన్లకు బదిలీ చేయనున్నారు. అనంతపురం రైల్వే స్టేషన్‌లో 17 మంది, గుంతకల్లు 53, కడప 18, రాయచూరులో 35 మంది కార్మికులు ఉన్నారు. భవిష్యత్తులో రైల్వే పారిశుద్ధ్య కార్మికుల నియామకాలు ఉండకపోవచ్చని తెలుస్తోంది.



స్టేషన్‌ను శుభ్రం చేస్తున్న కార్మికులు

కనకం కురిపించిన కనకాంబరం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: కనకాంబరం పూల ధర పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పది రోజుల నుంచి ధరలు బాగానే ఉన్నాయి. సోమవారం కృష్ణాష్టమి కావడంతో ఆదివారం రూ.500 నుంచి రూ.630 ధర పలికిందని వ్యాపారులు తెలిపారు. రూ.100 వరకు ఫలికే ధర ఒక్క సారిగా పెద్ద మొత్తం పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అరకొర నీటితో సాగు చేస్తున్నామని, ధర కొద్ది రోజుల పాటు నిలకడగా ఉంటే కరవులో మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు.



కనకాంబరం పూలు

చోదక అనుమతికి మేళా

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: ఆటో రిక్షా డ్రైవర్లకు తాత్కాలిక చోదక అనుమతులు మంజూరు చేయడానికి ఈనెల 16 నుంచి 19 తేదీ వరకు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించనున్నట్లు రవాణా శాఖ ఉప కమిషనర్ డాక్టర్ సుందర్ తెలిపారు. నగరంలోని రవాణాశాఖ ప్రధాన కార్యాలయంతో పాటు హిందూపురం, కదిరి, తాడిపత్రి, గుంతకల్లు కార్యాలయాల్లో ఆటో డ్రైవర్లకు తాత్కాలిక చోదక అనుమతుల మంజూరుకు ఏర్పాట్లు చేశామన్నారు. దరఖాస్తు చేసుకున్న ఆటో రిక్షా డ్రైవర్లకు అనుమతులు మంజూరు చేస్తామని డీటీసీ తెలిపారు.

వ్యాసరచన పోటీలకు దరఖాస్తు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు హిందీ వ్యాసరచన పోటీలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 17వ తేదీ వరకు అవకాశం కల్పించామని హిందీ ప్రచార సభ కార్యదర్శి గైబువల్లీ తెలిపారు. రాష్ట్రస్థాయిలో హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. 6, 7, 8 తరగతులు, 9, 10 తరగతులు ప్రత్యేకంగా విభజించి పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో ప్రథములకు రూ. 5016, ద్వితీయ రూ.3516, తృతీయ రూ.2016 బహుమతులు అందజేస్తారన్నారు. అనంతపురంలోనే పోటీల్లో పాల్గొనడానికి అవకాశం ఉంటుంది.

కరిగిన మేఘం.. కదిలిన జల ప్రవాహం

యాడికి, న్యూస్‌టుడే: జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జల సంరక్షణ చర్యల్లో భాగంగా భూగర్భజలాలు పెంపొందించడం ప్రధానం. దీన్ని గుర్తించిన ప్రభుత్వంతో పాటు ఆర్డీటీ కూడా సామాజిక బాధ్యతగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో విరివిగా జల సంరక్షణ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో ఆర్డీటీ నిర్మించిన చెక్‌డ్యామ్‌లు చక్కటి ఫలితాలనిస్తున్నాయి. నీటిని నిలువరించడం ముఖ్య ఉద్దేశంగా నిర్మించిన ఈ చెక్‌డ్యామ్‌లు ఇటీవల కురిసిన వర్షాలకు జలకళను సంతరించుకున్నాయి. ఎక్కడెక్కడ నీరు నిల్వ ఉంటే భూగర్భ జలాలు పెరిగే అవకాశముందో అంచనా వేసి మరీ ఆర్డీటీ మండలంలో 70కి పైగా చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. దీంతో నిట్టూరు, చింతలాయపల్లి, బోయరెడ్డిపల్లి, వేములపాడు గ్రామాల సమీపంలో నిర్మించిన చెక్‌డ్యామ్‌లు వర్షపు నీటిని ఒడిసిపట్టి ఆర్డీటీ కృషికి, అన్నదాతల ఆశలకు చక్కటి ఫలితాలనిచ్చాయి. ఈ చెక్‌డ్యామ్‌ల పరిధిలో బోరుబావుల్లో అడుగంటిపోతున్న భూగర్భ జలాలు పెరిగే అవకాశాలు మెరుగవడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



పొంగి పొర్లుతున్న చెక్‌డ్యామ్

పూడిక.. దోపిడీ వేడుక!



సాయినగర్ ఆరో[క్రాసులో కనిపిస్తున్న కాలువ ఇది. ఆరో[క్రాసు నుంచి అమ్మవారి చెరువుకొట్టాల వరకూ రెండు పనులుగా విభజించి సుమారు రూ.లక్షతో టెండర్లు నిర్వహించారు. కాలువను ఆక్రమించేశారు. స్థానికులు ర్యాంపులు, మెట్లు నిర్మించుకున్నారు. ఆక్రమణలు తొలగించలేని పరిస్థితి. కాలువ కనిపించకపోయినా పూడికతీతకు అంచనాలు రూపొందించారు. ఇక్కడ పనులు చేపట్టడం అసాధ్యం. అయినా ప్రజాధనాన్ని కొల్లగొట్టేందుకు సన్నద్ధమయ్యారు.

(మొదటి పేజీ తరువాయి) రూ.76.75 లక్షలు అవసరమని అంచనాలు తయారు చేశారు. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా టెండర్లు నిర్వహించారు. పనులు గుత్తేదారులకు అప్పగించారు. ఇటీవల కాకినాడకు చెందిన కార్మికులతో కొన్ని కాలువల్లో పూడిక తీయించి రూ.లక్షలు చెల్లించారు. మళ్లీ టెండర్ల రూపంలో రూ.77 లక్షలు కట్టబెట్టడం విమర్శలకు దారితీస్తోంది. ముంపు ప్రాంతాల్లో పూడిక తీయాల్సిన అవసరం ఉంది. కానీ పూడికలేని, చిన్న కాలువల్లో కూడా గుత్తేదారులతో పనులు చేయించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అంతా పొరుగుసేవల సిబ్బందే

ఇంజినీరింగ్ విభాగంలో జరిగే అభివృద్ధి పనుల్లో వర్క్ఇన్‌స్పెక్టర్లే కీలకం. పనులకు అంచనాలు రూపొందించడం, పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదే. నగరపాలక సంస్థలో సుమారు 30 మంది వర్క్ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. వారందరూ పొరుగు సేవల కింద చేస్తున్న సిబ్బందే. రెగ్యులర్ ఉద్యోగులైతే బాధ్యత, ఉద్యోగ భయం ఉంటుంది. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కావడంతో ఇష్టారాజ్యంగా వ్యవహిస్తున్నారని విమర్శలున్నాయి. గుత్తేదారులు, నాయకులు చెప్పింది చేయడం, ముడుపులు స్వీకరించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

హరిహరనగర్‌లోని వివేకానంద ఉద్యానవనం సమీపాన ఉన్న కాలువ ఇది. రవీంద్రభారతి పాఠశాల నుంచి వివేకానందపార్కు మీదుగా అంబేద్కర్‌భవన్ వరకూ పూడికతీత పనులకు రూ.1.60 లక్షలతో టెండర్లు నిర్వహించారు. కాలువలు బాగున్నా పూడికతీత పనులకు అంగీకరించడం దారుణం. నగరపాలక అధికారులు ఇటీవల ఈ కాలువను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు సిబ్బంది కుమ్మక్కై పూడికతీత పనుల్లో అక్రమాలకు తెరతీసినట్లు విమర్శలొస్తున్నాయి.



వేణుగోపాల్‌నగర్‌లోని చిన్న కాలువ ఇది. మీటరు కంటే వెడల్పుగా ఉండి లోతు ఎక్కువ ఉన్న కాలువల్లోనే ప్రైవేటు కార్మికులతో పూడిక పనులు చేయిస్తారు. కానీ ఇది ఒకటిన్నర అడుగుతో ఉన్న చిన్న కాలువ. పారిశుద్ధ్య కార్మికులు తరచూ పూడిక తీస్తూనే ఉన్నారు. కానీ టెండరులో ఈ కాలువను చేర్చారు. ఇలాంటి చిన్నపాటి కాలువలు కూడా గుత్తేదారులకు అప్పగించి, నిధులు కాజేసేందుకు ఇంజినీరింగ్ సిబ్బంది పక్కా వ్యూహం రచించారు.



కఠిన చర్యలు తీసుకుంటాం

- పీవీవీఎస్ మూర్తి, నగరపాలక సంస్థ కమిషనర్

పూడికతీత పనులు ఇష్టారాజ్యంగా గుర్తించడం వాస్తవమే. ఒప్పందం చేసుకున్న పనులను పరిశీలించాం. దీంతో పూడికతీతలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించాం. వివాదాస్పదంగా ఉన్న కాలువలు టెండరు నుంచి తొలగిస్తాం. సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

అనుమతి ఇచ్చినా..




'భూగోళశాస్త్రం విస్తృతి ఎంతో ఉంది. జిల్లా కరవు పరిస్థితులపై అధ్యయనం చేయడంలో ఈవిభాగం కృషి ఎంతో ఉంటుంది. విద్యార్థులను భాగస్వాములను చేసి కరవుకు పరిష్కారం వెతకవచ్చు. ఈ విభాగం మూడు దశాబ్దాల క్రితమే ఏర్పాటైంది. మొత్తం 46 సీట్లు ఉన్నాయి. తాజాగా ఒక్క అధ్యాపకులే దిక్కయ్యారు. విభాగపు అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు బోధన, పరిశోధన అంతా ఒక్కరే చూడాల్సి వస్తోంది. తాజాగా రాష్ట్రప్రభుత్వ నాలుగు పోస్టుల భర్తీకి అవకాశం కల్పించినా ఇంకా కార్యరూపం దాల్చలేదు.'

ఆంగ్లంపై నిర్లక్ష్యం!



'ఆంగ్లం ప్రపంచాన్నే శాసిస్తోంది. ప్రపంచ భాషగా గుర్తింపు ఉంది. ఇందులో ప్రావీణ్యం ఉంటేనే యువతకు అవకాశాలు వస్తాయి. 1969లోనే ఈ విభాగం ఏర్పాటైంది. పది మంది అధ్యాపకులతో కళకళలాడిన ఈవిభాగంలో ఒక్కరు కూడా శాశ్వత ప్రాతిపదికన లేరు. వంద మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధి చూపే కోర్సుకు అధ్యాపకులు లేకపోవడం ప్రతిబంధకంగా మారింది.'



రాజసం ఏదీ?

'రాజభాషకు రాజసం కొరవడింది. జాతీయ భాష హిందీ దిక్కులేని కోర్సుగా మారింది. 2013లో ఏడాదికి 15 సీట్లు చొప్పున కోర్సును ఆఫర్ చేశారు. ఇప్పటికే మూడు బ్యాచ్‌ల విద్యార్థులు పట్టాలు తీసుకున్నారు. తెలుగు విభాగానికి చెందిన ఆచార్యులే ఈ కోర్సుకు ఇన్‌ఛార్జిగా ఉండాల్సి వస్తోంది. నాలుగేళ్లవుతున్నా కనీసం ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. అతిథి అధ్యాపకులతో సరిపెట్టేస్తున్నారు.'

బోధన.. వేదన!

(మొదటి పేజీ తరువాయి) గ్రాంట్ల సంఘం (యూజీసీ) 2014 నియమ నిబంధనల ప్రకారం ఏదైనా విభాగం ప్రారంభించాలంటే కనీసం ఒక ఆచార్యుడు, ఇద్దరు సంయుక్త ఆచార్యులు, నలుగురు సహాయ ఆచార్యులు మొత్తం ఏడుగురికి తగ్గకుండా ఉండాలి. అంతకు ముందు ఉన్న నిబంధనల ప్రకారం.. ప్రతి విభాగానికి ఆరుగురు ఉండాలి. వర్సిటీలో మొత్తం 29 విభాగాలు ఉండగా.. యూజీసీ నిబంధనల ప్రకారం కనీసం 203 మంది అధ్యాపకులు ఉండాల్సిందే. ఇక ఆయా విభాగాల్లో పలు ప్రత్యేక కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. అసలైన కోర్సులకే అధ్యాపకుల కొరత ఉంటే.. ఇక స్పెషలైజేషన్ల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది.

పరిశోధన ఎక్కడ

విశ్వవిద్యాలయాల్లో బోధన, పరిశోధన, విస్తరణ అన్నది ప్రామాణికం. ఆయా విభాగాల్లో బోధన చేసే అధ్యాపకులే కరవయ్యారు. ఇక పరిశోధన దేవుడెరుగు.. ఇక్కడ ఐదారేళ్ల కిందట కనీసం 40 పరిశోధనా ప్రాజెక్టులు నడుస్తుండేవి. తాజాగా నాలుగు ప్రాజెక్టులు నడుస్తున్నాయంటే పరిశోధన ఏమేరకు సాగుతోందో అవగతం అవుతోంది. విశ్వవిద్యాలయాలు సమాజానికి అవసరమైన పరిశోధనలు ఎప్పటికప్పుడు అందివ్వాల్సి ఉంది. యువతకు బతుకు పాఠాలు నేర్పించాలి. బోధకుల కొరతతో నైపుణ్యం లేని మానవ వనరులను సమాజానికి అందిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే వర్సిటీ పట్టాలు ఇచ్చే పరిశ్రమగా మారిపోయింది.

రెండు దశాబ్దాలుగా నియామకాల్లేవ్..

వర్సిటీలో రెండు దశాబ్దాలుగా అధ్యాపక పోస్టులు పూర్తి స్థాయిలో భర్తీకి నోచుకోవడం లేదు. ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంది. సీనియర్ ఆచార్యులు, సంయుక్త ఆచార్యులు, సహాయ ఆచార్యులకు మార్గదర్శకంగా ఉండాలి. ఆయా విభాగాలు పది కాలాల పాటు మనుగడ సాధించేలా తీర్చి దిద్దాలి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఒకప్పటి జూనియర్లు ఆచార్యులు అయ్యారే తప్ప.. సంయుక్త, సహాయ ఆచార్యులు లేరు. తాజాగా ఎస్కేయూలో 81 మంది ఆచార్యులు, ఇద్దరు మాత్రమే సంయుక్త ఆచార్యులు ఉన్నారు. గత పదేళ్లలో 50 మందికి పైగా సీనియర్ ఆచార్యులు పదవీ విరమణ పొందారు. 20ఏళ్ల క్రితం అప్పటి ఉపకులపతి పి.ఆర్.నాయుడు హయాంలో భారీగా పోస్టులను భర్తీ చేశారు. ఆ తర్వాత బ్యాక్‌లాగ్ పోస్టులు మాత్రమే భర్తీ చేశారు. గత ఉపకులపతి కుసుమకుమారి హయాంలో భర్తీ చేసిన సహాయ ఆచార్యుల ప్రక్రియపై కోర్టులో వ్యాజ్యం నడుస్తోంది. ఇటీవల 118 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. కానీ కార్యరూపం దాల్చలేదు.

బోధన సాగేదెలా..

★ వర్సిటీలోని ఔషధ కళాశాలలో బీఫార్మసీ, ఎంఫార్మసీ కోర్సులను ఆఫర్ చేస్తున్నారు. పదేళ్ల క్రితమే కళాశాలను ప్రారంభించారు. ఒక్క అధ్యాపకుడు కూడా శాశ్వత ప్రాతిపదికన లేరు. ఇప్పటికే పలువురు ప్రధానాచార్యులు రావడం వెళ్లి పోవడం జరిగింది. ఫలితంగా సీట్లు భర్తీ కాలేదు.

★ ఎస్‌కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఐదు బ్రాంచిలను ఆఫర్ చేస్తున్నారు. 2006లోనే కళాశాలను ఏర్పాటు చేశారు. ఐదు బ్రాంచిలకు కలిపి 1200 మంది విద్యార్థులు ఉన్నారు. మరో మూడు ఎంటెక్ కోర్సులకు 75 సీట్లు ఉన్నాయి. కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి దాకా శాశ్వత అధ్యాపకులను నియమించలేదు. అందరూ తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ప్రాంగణ నియామకాలు చేపట్టడం లేదు.

★ ఎస్కేయూలోని తెలుగు తులనాత్మక అధ్యయన శాఖలో ఇద్దరు మాత్రమే శాశ్వత అధ్యాపకులు బోధన సాగిస్తున్నారు. పొలిటికల్ సైన్సులో ఇద్దరు మాత్రమే ఉన్నారు. పట్టుశాఖలో ఒక్కరే. చరిత్రలో ఇద్దరు అధ్యాపకులు మాత్రమే బోధన సాగిస్తున్నారు. బయోటెక్నాలజీలో ఒక్కరు కూడా శాశ్వత అధ్యాపకులు లేరు. జంతుశాస్త్రంలో ఇద్దరు ఉండగా వారిలో ఒక్కరు వచ్చేనెల పదవీ విరమణ చేయనున్నారు. స్టాటిస్టిక్స్‌లో ఇద్దరే మిగిలారు. కామర్స్ విభాగానికి అన్ని కోర్సుల కంటే డిమాండ్ అధికంగా ఉన్నా కేవలం ముగ్గురు ఆచార్యులు ఉన్నారు. మరో సీనియర్ ఆచార్యులు 2018 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

బోధనకు ప్రతిబంధకం లేకుండా చూస్తాం

- రాజగోపాల్, ఉపకులపతి

బోధనకు ప్రతిబంధకం కాకుండా చేస్తాం. 50 మంది టీచింగ్ అసిస్టెంట్లను నియమించాలని ప్రకటన ఇవ్వగా కోర్టుకు వెళ్లారు. శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని నిర్ణయించారు. ముగ్గురు ఆచార్యుల నియామకానికి ప్రకటన ఇచ్చాం. సంయుక్త ఆచార్యుల పోస్టుల భర్తీకి సన్నాహాలు చేస్తున్నాం. సహాయ ఆచార్యుల భర్తీకి ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఆయా విభాగాల్లో ఉన్న పని ఒత్తిడి మేరకు అతిథి అధ్యాపకులను నియమించుకుని బోధనకు ప్రతిబంధకం కాకుండా చూడాలని విభాగపు అధ్యాపకులకు ఉత్తర్వులు ఇచ్చాం.

ఇద్దరికి ఇండియన్ పోలీసు పతకాలు

ఈనాడు, అనంతపురం: జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసు అధికారులు 2015 సంవత్సరానికిగాను ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక అయ్యారు. తిరుపతిలో మంగళవారం జరిగే రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య వేడుకల్లో పోలీసు శిక్షణ కళాశాల (పీటీసీ) ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) మాల్యాద్రికి అవార్డులను అందజేస్తారు.

నీటి విడుదల లేనట్లే!

(మొదటి పేజీ తరువాయి) నీటిపారుదల సలహా మండలి(ఐఏబీ)లో నిర్ణయం తీసుకోనున్నారు. ఈమేరకు 22న అనంతలో ఐఏబీ సమావేశం నిర్వహించనున్నట్లు హెచ్చెల్సీ ఎస్ఈ టీవీ శేషగిరిరావు తెలిపారు. మరో వైపు ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈనెల 15 నుంచి హెచ్చెల్సీకి నీటి విడుదల లేనట్లే. ఎందుకంటే ఆదివారం కర్ణాటక ఐఏబీ సమీక్ష జరిగింది. హెచ్చెల్సీకి నీటిని ఇచ్చే అంశంపై ఎటూ తేల్చలేదు. మరోసారి ఈనెలాఖరులో ఐఏబీ నిర్వహించి తేదీని ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. వారు ప్రకటించే తేదీకి అనుగుణంగానే హెచ్చెల్సీ వాటాను తీసుకొనే అవకాశం ఉంది. దీనిపై 22 జరిగే సమావేశంలో జిల్లా అధికారులు చర్చించి నిర్ణయం తీసుకుంటారు. జలాశయం నీటిని కర్ణాటకలోనూ తాగునీటి కోసమే వాడాలన్న నిబంధన పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

7.264 టీఎంసీలే: గతంలో ఎన్నడూ లేనివిధంగా తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతాల్లో వర్షాలు పడలేదు. ఇప్పటిదాకా జలాశయంలో 48.43 టీఎంసీలు మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయి. ఈ ప్రకారం లెక్కిస్తే హెచ్చెల్సీ వాటాగా 7.264 టీఎంసీలు కేటాయిస్తారు. ఈ నీటిని తెచ్చుకోవడానికి యంత్రాంగం ఆలోచనలు చేస్తోంది. కర్ణాటక నీటిని విడుదల చేసినప్పుడే ఉమ్మడిగా తెచ్చుకుంటే నిర్దేశిత వాటా జలాలు జిల్లాకు చేరుతాయన్న భావన ఉంది. డ్యామ్ వద్ద వెయ్యి క్యూసెక్కులు విడుదల చేస్తే.. మన సరిహద్దుకు వచ్చేసరికి కేవలం 600 క్యూసెక్కులే వస్తాయి. కానీ బోర్డు మాత్రం వెయ్యి క్యూసెక్కుల ప్రకారం లెక్క కడుతుంది. అదే కర్ణాటకతోపాటు మనం తెచ్చుకుంటే సరిహద్దులో ఎంత నీరు వస్తుందో.. దాని ప్రకారమే బోర్డు పరిగణలోకి తీసుకుంటుంది. జిల్లాకు కనీసం పది టీఎంసీలు తాగడానికి అవసరం. ప్రస్తుత నీటి నిల్వల ప్రకారం 7.264 టీఎంసీలు కూడా జిల్లాకు చేరవు. కాలువ వెంట పటిష్టమైన బందోబస్తు ఉంటే తప్ప నీటిని తెచ్చుకోవడం కష్టం. ఆయా అంశాలపై ఐఏబీలో నిర్ణయిస్తారు.

IndianOil Indane SAFE • RELIABLE • CONVENIENT

మార్కెటింగ్ డివిజన్ తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యాలయం

నోటీసు

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (IOCL) ఈ క్రింది రెగ్యులర్ LPG డిస్ట్రిబ్యూటర్‌షిప్ ప్రదేశాలకు 17.08.2017 మరియు 18.08.2017న **ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఇండేన్ ఏరియా ఆఫీసు, 2వ ఫ్లోర్, జి.వి.ఆర్. టవర్స్, భారతినగర్, విజయవాడ – 520 008 (ఫోన్ : 0866-2546704)** వద్ద తిరిగి డ్రా జరుపబడునని తెలియజేయడమైనది.

తేది	సమయం	ప్రాంతం పేరు
17.08.2017	**9.30 a.m.**	పడుగుపాడు (నెల్లూరు జిల్లా)
	1.30 p.m.	కరకంబాడి (చిత్తూరు జిల్లా)
		చంద్రగిరి (చిత్తూరు జిల్లా)
18.08.2017	**9.30 a.m.**	వెంకటాచలం (నెల్లూరు జిల్లా)
		ఒంగోలు (ప్రకాశం జిల్లా)
	1.30 p.m.	బైపాస్ అనంతపురం (అనంతపురం జిల్లా)
		పెద్దకాపు లేఔట్ (చిత్తూరు జిల్లా)

తిరిగి డ్రాకి అర్హత పొందిన దరఖాస్తుదారులు ఏ ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ వారైన ఇచ్చిన ఫోటో ఐడెంటిటి కార్డుతో నైనా స్వయంగా పైన పేర్కొన్న తేదీన వేదిక వద్దకు సమయానికి రావలసినదిగా కోరుతున్నాము.

పచ్చదనానికి మార్గం





రెండు వరుసల్లో నాటిన మొక్కలు

- రహదారుల పొడవునా మొక్కల పెంపకం
- పూల మొక్కలతో ఆహ్లాదం
- అటవీశాఖ సన్నాహాలు

న్యూస్‌టుడే, జిల్లా పరిషత్తు

చెట్లను విచ్చలవిడిగా నరికేస్తున్నారు. విస్తరణ పేరిట పచ్చని నేస్తాలు నేల కూలుతున్నాయి. ప్రధాన రహదారుల పక్కన ఎక్కడా నిలువనీడ దొరకటంలేదు. పర్యావరణ పరిరక్షణకు విఘాతం ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో పచ్చదనం పెంపొందించేందుకు జిల్లా అటవీశాఖ సామాజిక వనవిభాగం ముందుకొచ్చింది. రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటాలని నిర్ణయించింది. కేవలం నాటడంతోనే సరిపెట్టక రక్షణకు గట్టి చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఆ దిశగా కొన్ని ప్రాంతాల్లో సన్నాహాలు మొదలు పెట్టింది.

ఎక్కడి నుంచి...



హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్లే 44వ నంబరు జాతీయ రహదారి గుత్తి కొరడికొండ వద్ద జిల్లాలో మొదలవుతుంది. కొడికొండ చెక్‌పోస్టు వద్ద కర్ణాటకలోకి వెళుతోంది. రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలుగా మార్చడంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్ద వృక్షాలను గతంలో తొలగించారు. దారిపక్కన చెట్టు జాడ లేకుండా పోయింది. భారత జాతీయ రహదారి సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) జిల్లాలో 280 కి.మీ. పొడవునా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఎలా నాటనున్నారు..

రహదారిని 60 కి.మీ. మేర నాలుగు విభాగాలుగా చేసి మొక్కల పెంపకాన్ని గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. ఇందులో ఒక భాగం సీకే పల్లి నుంచి కొడికొండ చెక్‌పోస్టు వరకు ఉంది. ఈ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి జిల్లా అటవీశాఖ సామాజిక వన విభాగం ఒప్పందం కుదుర్చుకుంది. 60 కి.మీ. మేర రోడ్డుకు ఒక్కోవైపు రెండు వరుసల చొప్పున నాలుగు వరుసల్లో మొక్కలు నాటనున్నారు.

రహదారి	దూరం(కి.మీ.ల్లో)
ధర్మవరం- పుట్టపర్తి	5
ధర్మవరం- మరూరు	5
కదిరి- జమ్మలమడుగు	5
కదిరి- హిందూపురం	5
తాడిపత్రి- బుగ్గ	5

ఏ ఏ రకాలు..

రోడ్డుకు పక్కన ఉండే తొలి వరుసలో ఎత్తు తక్కువగా ఉండి పూలు వికసించే మొక్కలు నాటనున్నారు. రెండో వరుస కోసం ఎత్తు అధికంగా వెళ్లే వేప, రాగి, మర్రి, కానుగ, సుంకేసుల, బహునియాలాంటివి ఎంచుకున్నారు. కిలోమీటరుకు వెయ్యి చొప్పున 60 వేల మొక్కలు నాటనున్నారు. ఇప్పటికే చిల మత్తూరు వద్ద ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

రాష్ట్ర రహదారుల్లోనూ...

అటవీశాఖ సామాజిక వనవిభాగం జిల్లాలోని రాష్ట్ర రహదారుల్లో 25 కి.మీ. మేర మొక్కలు నాటడానికి రూ.35 లక్షలతో ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. ఇందులో భాగంగా ఇరువైపులా ఒక్కో వరుస చొప్పున కి.మీ. దూరంలో 400 మొక్కలు నాటేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మొక్కలకు మూడేళ్ల పాటు నీటిని సరఫరా చేయడానికి ప్రతిపాదనలు పంపారు. 25 కి.మీ. మేర మొక్కలు నాటితే కొంతమేర పచ్చదనం సాధ్యమవుతుందని అధికారులు భావిస్తున్నారు.

సంరక్షణ...

నీటి సరఫరా కోసం అవసరమైతే రహదారి పక్కన బోర్లు వేసి ట్యాంకర్లతో సరఫరా చేయనున్నారు. పది రోజులకోసారి మొక్కకు 15 లీటర్ల నీటిని సరఫరా చేయడానికి గుత్తేదార్లకు బాధ్యతలు అప్పగించనున్నారు. 2 మీటర్ల ఎత్తు ఉండే మొక్కలునాటి వాటికి మూడేళ్ల పాటు నీరందించి రక్షించనున్నారు. రహదారికి ఇరువైపులా నాటి చోదకులు, ప్రయాణికులను నీడను అందించటంతోపాటు పచ్చదనాన్ని పెంచాలనే లక్ష్యంతో మొక్కల పెంపకాన్ని చేపట్టారు.

ప్రజల సహకారం అవసరం



రహదారుల పక్కన మొక్కల పెంపకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. 44వ జాతీయ రహదారికి ఇరువైపులా నాలుగు వరుసల్లో మొక్కలు నాటుతున్నాం. వాటి సంరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నాం. ఇందుకు ప్రజల నుంచి సహకారం అవసరం. రోడ్ల పక్కన ఉండటంతో వాహన చోదకులు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా ఉంటుంది. పచ్చదనం పెరిగితే సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయి.

- వెంకటరమణ, డీఎఫ్‌వో (సామాజిక వన విభాగం)



పొలాల్లోకి వెళ్లేందుకు...

వడివడిగా హంద్రీనీవా



మడకశిరలో రహదారి పైవంతెన నిర్మాణానికి తవ్వకాలు

హంద్రీనీవా పనులు శరవేగంగా సాగుతున్నాయి. కాలువ నిర్మాణాలు తుదిదశకు చేరుకున్నాయి. కీలకంగా మిగిలిపోయిన రహదారి వంతెనలు కొన్నిచోట్ల పూర్తయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో గుర్తులు పెట్టి రహదారికి అవసరమైన స్థలాన్ని వదిలి పనులు చేపడుతున్నారు. ఇవి పూర్తయితే పథకం రెండో దశ పనులు కొలిక్కి వచ్చినట్లేనని సిబ్బంది చెబుతున్నారు. రాత్రింబవళ్లు యంత్రాలతో పనులు చేస్తున్నామన్నారు. కాలువల్లో అవసరమైన చోట కాంక్రీటు పనులు ముగిశాయి. రైతులు తమ పొలాల్లోకి వెళ్లేందుకు వీలుగా కాలువ మధ్యలో ఎత్తైన వంతెన నిర్మిస్తున్నారు.

-చిత్రాలు: ఈనాడు, హిందూపురం



వంతెన కింద...

స్వచ్ఛ విద్యాలయం



గురుకుల విద్యాలయం

- కొడిగెనహళ్లి గురుకులంలో మెరుగైన వసతులు
- రాష్ట్రస్థాయి పురస్కారానికి ఎంపిక

న్యూస్‌టుడే: కొడిగెనహళ్లి (పరిగి)

మండల పరిధిలోని కొడిగెనహళ్లిలోని పెన్నానది తీరంలో 1972లో గురుకుల పాఠశాల ప్రారంభమైంది. మొదటి నుంచి పాఠశాలలో శుభ్రతకు అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రస్తుతం 460 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించారు. 18 ఎకరాల్లోని పాఠశాల ప్రాంగణంలో అపరిశుభ్రతకు తావివ్వకుండా చర్యలు చేపడుతున్నారు. చెత్తాచెదారం ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆ పాఠశాలను శుభ్రంగా తీర్చిదిద్దారు. ఎక్కడికక్కడ పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. వారి కృషి వృథా కాలేదు. రాష్ట్రస్థాయి పురస్కారం వరించింది. కొడిగెనహళ్లి గురుకుల పాఠశాల స్వచ్ఛవిద్యాలయంగా రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది.

ఆదర్శం

❒ **ఇంకుడుగుంతల ఏర్పాటు...** జిల్లాలో నీటి సమస్య అధికం. వర్షాభావంతో బోర్లు కూడా అడుగంటుతున్నాయి. ఈ నేపథ్యంలో నీటి సంరక్షణకు పాఠశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపడుతున్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో చేపట్టిన సుజలాం...సుఫలాం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో 20 అడుగుల మేర ఇంకుడుగుంతలు తవ్వారు. వర్షపు నీరు అందులోకి చేరేలా ఏర్పాట్లు చేశారు.

❒ **శుద్ధజలం...** శుభ్రమైన నీటితో చాలా రకాల అనారోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయొచ్చు. విద్యార్థులకు అందించే మంచినీటి విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. పాఠశాలలో తాగునీటికి బోరును ఉపయోగిస్తున్నారు. తాజాగా మరొకటి తవ్వించారు. ఇంకుడుగుంతల ఏర్పాటుతో బోరులో భూగర్భజలమట్టం పెరుగుతోంది. ఫ్లోరైడ్ రహిత నీటి కోసం శుద్ధజల కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయించారు. తాగునీటికి, వంటకు ఆ నీటినే వాడుతున్నారు.

❒ దాతలు, పూర్వ విద్యార్థుల సౌజన్యంతో స్నానపు గదులు, మరుగుదొడ్లను ఆధునాతనంగా నిర్మించారు. ఎక్కడికక్కడ లిక్విడ్ హ్యాండ్‌వాష్‌లు ఏర్పాటు చేశారు. పాఠశాలలో పచ్చదనం పెంపునకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేస్తున్నారు. ఆవరణలో పెద్ద ఎత్తున మొక్కలునాటి సంరక్షిస్తున్నారు.

❒ **నాణ్యంగా వంట...** విద్యార్థులకు అందించే భోజనం విషయంలో నాణ్యత పాటిస్తున్నారు. వంటకు అధునాతన నీటి ఆవిరి యంత్రాలను ఉపయోగిస్తున్నారు. వంటగదిలో చెత్తాచెదారం లేకుండా చర్యలు చేపడుతున్నారు. భోజనశాలలో స్టీల్ బల్లలున్నాయి. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు లిక్విడ్ హ్యాండ్ వాష్‌లు, కంచాలు శుభ్రం చేసేందుకు ప్రత్యేక సబ్బులు ఉన్నాయి.



చేతులు శుభ్రం చేసుకోవడానికి ఏర్పాట్లు

❒ **దోమల నివారణ...** దోమలు రోగకారకాలు. నిల్వనీరు, చెత్తాచెదారం పేరుకుపోతే వాటి బెడద అధికమవుతుంటుంది. సాధారణంగా చాలా విద్యాలయాల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. గురుకుల పాఠశాలలో దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. పాఠశాల ఆవరణలో మురుగు, వృథా నీరు ఎక్కడా నిలవకుండా భూగర్భ కాలువలు నిర్మించారు. వసతిగృహాల్లో కిటికీలకు తెరలు బిగించారు. మంచాలకు అమర్చుకునేందుకు వీలుగా విద్యార్థులకు దోమతెరలు కూడా అందించారు. ఆల్ అవుట్ వంటివి కూడా ఉపయోగిస్తున్నారు.



వసతిగృహాల కిటికీలకు తెరలు

జాతీయస్థాయిలో అవార్డుకు కృషి



రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ విద్యాలయంగా ఎంపికవటం ఆనందంగా ఉంది. ఇటీవల రాష్ట్రబృందం పాఠశాలలో పర్యటించి పలు వసతులను పరిశీలించింది. తోటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో సంపూర్ణ పారిశుద్ధ్యానికి కృషి చేస్తున్నాం. ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం చెట్లు పెంచాము. జాతీయస్థాయిలోనూ అవార్డు అందుకుంటాం.

- వాసుదేవరెడ్డి, ప్రధానాచార్యులు

అరటి... లాభాల్లో మేటి



సాగవుతున్న అరటితోట

- అలుపనపల్లిలో అధికంగా సాగు
- ఏటా రూ.3 కోట్ల ఆదాయం

న్యూస్‌టుడే, రొళ్ల

అరటి తినే వారికే కాదు సాగుచేస్తున్న రైతులకు కూడా తీపినే పంచుతోంది. లాభదాయకంగా ఉండటంతో మడకశిర ప్రాంత రైతులు సాగుపై మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని రొళ్ల మండలంలో దాదాపు 120 ఎకరాలకు పైగా సాగవుతోంది. మండలంలోని ఒక్క అలుపనపల్లి గ్రామంలోనే 70 ఎకరాలకుపైగా సాగు చేస్తున్నారు. లాభాలు అందుకుంటుండటంతో ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు ఔత్సాహిక రైతులు గ్రామాన్ని సందర్శించి సాగులో మెలకువలు తెలుసుకుంటున్నారు. తక్కువ నీటితో బిందుసేద్యం విధానంలో ఎక్కువ ఫలసాయం పొందుతున్నారు. ఎకరాకు రూ.3 లక్షల వరకు ఆదాయం వస్తోంది.

ప్రత్యామ్నాయంపై దృష్టి...

రొళ్ల మండలంలో అత్యధికంగా గతంలో దానిమ్మ, వేరుసెనగ, రాగితోపాటు కూరగాయలైన క్యాబేజీ, కాలీఫ్లవర్, బీన్స్, బంగాళదుంప పలు పండించేవారు. ఆ పంటల్లో ఆశించిన మేర లాభాలు రాకపోగా పలు రకాల రోగాలతో పూర్తిగా నష్టపోవడం, పెట్టుబడి కూడా అందక అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయం వైపు మొగ్గుచూపారు. అరటిని ఎంచుకున్నారు. మండలంలోని అలుపనపల్లి, రంగనపల్లి, కాకి, రత్నగిరి, జీబీ హళ్లి, జీఎన్ పాళ్యం, గుడ్డగుర్కి, మల్లినమడుగు తదితర గ్రామాల్లో అరటి సాగవుతోంది. అలుపనపల్లి రైతులు అరటి సాగులో ఆదర్శంగా నిలుస్తున్నారు.



డిమాండ్‌ను అనుసరించి...

అరటిలో యాలక్కి రకానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. అలుపనపల్లి రైతులు ఇదే రకాన్ని ఎంచుకుని రంగంలోకి దిగారు. ఒక్కో పిలకను రూ.8తో కొనుగోలు చేశారు. ఎకరాకు దాదాపు రూ.8వేలు వెచ్చించి వెయ్యి పిలకలు నాటారు. నాటినప్పటి నుంచి సంవత్సరానికి పంట కోతకు వస్తుంది. దాదాపు నాలుగేళ్ల వరకు దిగుబడి వస్తూనే ఉంటుంది. ఎకరాలో సాగుకు మొదటి సంవత్సరం గుంతలు తీయడం, పిలకలు నాటడం, కలుపు, ఎరువులు తదితర వాటికి రూ.లక్షకు పైగా పెట్టుబడి వెచ్చించాలి. అనంతరం మూడేళ్లు ఖర్చు గణనీయంగా తగ్గిపోతుంది. యాలక్కి రకం చెట్టుకు 10 కిలోల నుంచి 15 కిలోల వరకు... ఎకరాకు 12 టన్నుల నుంచి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

మార్కెట్‌కు అనువుగా...

మార్కెటింగ్‌కు కూడా అనువుగా ఉంది. రైతులు పంటను మరో ప్రాంతానికి తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడికే వ్యాపారులు వస్తున్నారు. రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నారు. యాలక్కి రకం అరటిపండ్లు కిలోకు రూ.40 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. రవాణా ఖర్చుల కోసం వ్యాపారులు రైతుల నుంచి మార్కెట్ ధర కంటే రూ.2 తగ్గించి తగ్గించి కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.5 లక్షలకుపైగా వస్తోంది. ఇందులో పెట్టుబడి పోను దాదాపు రూ.3 లక్షల వరకు నికర ఆదాయం అందుకుంటున్నారు. ఒక్క అలుపనపల్లి గ్రామం నుంచే ఏటా 600 నుంచి 700 టన్నుల వరకు అరటిపండ్లు ఇతర ప్రాంతాలకు వెళుతున్నాయి. ఈ పంటతో గ్రామ రైతులకు ఏటా రూ.3 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది.

ఏడెకరాల్లో..



ఏడెకరాల్లో దాదాపు రూ.14 లక్షలు పెట్టుబడిపెట్టి యాలక్కి రకం అరటి సాగుచేశాను. ఏటా 105 టన్నుల వరకు దిగుబడి వస్తోంది. ఖర్చులు పోను ఎకరాకు రూ.3 లక్షల వంతున దాదాపు రూ.20 లక్షల వరకు ఆదాయం పొందుతున్నాను. అరటి పిలకలను కూడా ఇతర రైతులకు తక్కువ ధరతో అందిస్తున్నాను. అరటి పంటలో రోగాలు చాలా తక్కువ.

- దాసిరెడ్డి, రైతు, అలుపనపల్లి

ప్రభుత్వం సహకరించాలి




అరటికి ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించలేదు. ఉపాధి పథకానికి అనుసంధానం చేసి పంట రుణాలు అందిస్తే మరింతమంది రైతులు అరటిని సాగుచేయడానికి ముందుకొస్తారు. ప్రస్తుతం మూడెకరాల్లో యాలక్కి రకం సాగు చేస్తున్నాను. ఎకరాకు రూ.2.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వస్తోంది.

- కాటప్ప, రైతు, రంగనపల్లి

బసవనపల్లి.. వసతుల కల్పవల్లి

అభివృద్ధిలో అగ్రగామి



ప్రయాణికులకు ఏర్పాటు చేసిన బల్లలు

బసవనపల్లి(అమరాపురం), న్యూస్‌టుడే: పల్లెటూళ్లనగానే పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవటం.. తాగునీరు అందకపోవటం...వీధుల్లో అంధకారంతో జనం అవస్థలు కళ్లముందు మెదలాడుతాయి. జిల్లాలోని చాలా పంచాయతీల్లో ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. అమరాపురం మండలంలోని బసవనపల్లి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. పాలకవర్గం, అధికారుల ప్రత్యేక చొరవతో అభివృద్ధిలో ముందంజలో ఉంది. ఉత్తమ పంచాయతీ పురస్కారం కూడా వరించింది. ఈ ఊరి మీదుగానే చారిత్రాత్మక ప్రదేశమైన హేమావతి సిద్ధేశ్వరస్వామి ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వెళుతుంటారు.

సౌర దీపాలు...

మడకశిర నుంచి అమరాపురం వెళ్లే ప్రధాన రహదారి పక్కనే బసవనపల్లి ఉంది. 5600 మంది జనాభా ఉన్నారు. పంచాయతీ కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం రూ.లక్ష వెచ్చించి సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఆరోణపల్లి, హనుమంతనపల్లి, ఉప్పార్లపల్లి, కడతదహళ్లి గ్రామాల బస్టాప్‌ల లోనూ ఈ సౌకర్యం కల్పించారు. ప్రతి వీధిపేరు తెలుసుకోవడానికి వీలుగా అన్ని పల్లెల్లో నామఫలకాలు ఏర్పాటు చేయించారు. బస్టాండులో రాత్రిపూట రాకపోకలు సాఫీగా సాగేందుకు, దొంగతనాలకు అడ్డుకట్ట వేసేందుకు రూ.2 లక్షలతో హైమాస్ట్ లైట్లు అమర్చారు. ప్రతి వీధిలోనూ రూ.18 వేలు విలువ చేసే సౌర వీధి దీపాలు బిగించారు. పంచాయతీకేంద్రంలో ప్రతి సోమవారం కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ వినియోగదారులు, వ్యాపారుల కోసం బల్లలు వేశారు. తాగునీటి సౌకర్యం కోసం కొళాయిలు ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రతి 15 ఇళ్లకు ఒకచోట రెండు పబ్లిక్ కొళాయిలు అమర్చారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలుగా ప్రస్తుతం పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వివరాలు కూడా సేకరిస్తున్నారు.



వీధుల పేర్లు తెలిపే నామ ఫలకాలు

ఫ్లోరైడ్‌బారి నుంచి విముక్తి...

మడకశిర నియోజకవర్గంలోని గ్రామాల్లో ఫ్లోరైడ్ అధికంగా ఉంది. గ్రామస్థులు ఏకమై పంచాయతీ సర్పంచితో మాట్లాడి ఆర్డీటీకి రూ.50 వేలు అందజేశారు. సదరు సంస్థ పంచాయతీ కేంద్రంలో దాదాపు రూ.10 లక్షలు వెచ్చించి తాగునీటి శుద్ధజల కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలకు ఫ్లోరైడ్ రహిత తాగునీరు సరఫరా అవుతోంది.



ఆర్డీటీ సహకారంతో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం

ఆదర్శంగా నిలుపుతాం



జిల్లాలోనే అన్ని పంచాయతీల కంటే అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దాలనుకున్నాము. ప్రజల సహకారంతో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చుకుంటున్నాము. తాగునీటి సమస్య రాకుండా తొమ్మిది బోర్లు వేయించాము. ప్రస్తుతం ఐదింటిలో నీళ్లు సమృద్ధిగా వస్తున్నాయి. పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేసుకుని అభివృద్ధి పనుల వివరాలు నమోదు చేసుకుంటున్నాము. మండలంలోని 11 పంచాయతీల్లో బసవనపల్లి అభివృద్ధిలో అగ్రగామిగా ఉంది. పారిశుద్ధ్యం, తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాల్లో మంచి పురోగతి సాధించినందుకు ఉత్తమ పంచాయతీగా అవార్డు అందుకున్నాము. వసతుల కల్పనలో మొదటిస్థానంలో నిలిచింది.

- శివలింగమ్మ, సర్పంచి

డెంగీతో బెణికల్లు బెంబేలు

● వైద్యానికి రూ.లక్షల్లో ఖర్చు ● మేల్కోని వైద్య ఆరోగ్య శాఖ ● సాధారణ వైద్య శిబిరంతో కనిపించని ఫలితం

రక్త కణాల సంఖ్య కొంత మేర తగ్గినంత మాత్రాన డెంగీ లక్షణాలు కాదు. సాధారణ వైరల్ జ్వరాలు సోకినా, రక్త కణాల సంఖ్య తగ్గుముఖం పడుతుంది. దీన్ని అదనుగా తీసుకొని ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడితులను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు గుంజుతున్నారు. నిశితంగా పరిశీలిస్తే గ్రామంలో ఎవరికీ డెంగీ జ్వరం సోకిన తరహా లక్షణాలు కనిపించడం లేదు. కొంత మందిని జిల్లా కేంద్రానికి తీసుకెళ్లి సమగ్ర పరీక్షలు నిర్వహిస్తాం. జ్వరాల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకుంటాం.

- గ్రామంలో జ్వరాల పరిస్థితిని తెలుసుకునేందుకు జులై 20న బెణికల్లుకు వచ్చిన సందర్భంగా అదనపు డీఎంహెచ్‌వో అనిల్ కుమార్ ప్రకటన ఇది.

అయితే నేడు గ్రామంలో సోకిన జ్వరాలు డెంగీగా డీఎంహెచ్‌వో ప్రకటించారు. అధికారులు వైరల్ జ్వరాలుగా భావించి నామమాత్రంగా వైద్యం అందించడంతో రెండు నెలలుగా డెంగీతో గ్రామస్థులు అవస్థలు పడ్డారు. వైద్యానికి రూ.లక్షల్లో ఖర్చు చేసుకున్నారు.

న్యూస్‌టుడే, బెణికల్లు (కణేకల్లు)

కణేకల్లు మండలంలోని బెణికల్లు గ్రామం డెంగీ జ్వరాలతో వణుకుతోంది. గత రెండు నెలలుగా ప్రజలకు జ్వరాలు సోకి డెంగీ లక్షణాలు విజృంభిస్తుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో 550 కుటుంబాలు ఉండగా, 2500 జనాభా ఉంది. ఇంటింటా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. గత రెండు నెలలుగా ప్రతి ఇంటికి ఇద్దరి నుంచి ఐదారు మంది వరకు డెంగీ జ్వరంతో బాధపడి చికిత్సలు చేయించుకున్నారు. ఇప్పటికీ రోజుకు పది మంది వరకూ జ్వరంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. కీళ్ల నొప్పులు, తలనొప్పితో మొదలైన జ్వరం సాయంత్రానికల్లా అడుగు తీసి అడుగు వేయలేని స్థితికి చేరుకుంటున్నారు. దీంతో బెంబేలెత్తిన ప్రజలు బళ్లారి, కణేకల్లు క్రాసింగు ఆర్డీటీ, ఉరవకొండ తదితర చోట్ల ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం గ్రామంలో దాదాపు వంద మందికి పైగా బళ్లారి, ఉరవకొండ, కణేకల్లు క్రాసింగు ఆర్డీటీ తదితర ఆసుపత్రులలో చికిత్సలు పొందుతున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలో పరిస్థితి దుర్భరంగా ఉన్నా.. వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం గ్రామంలో ఇప్పటివరకు కేవలం 98 మంది జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి, అందరికీ సాధారణ జ్వరాలంటూ తేల్చారు. గ్రామంలో జ్వరాల నియంత్రణకు సమగ్ర చర్యలు తీసుకోవాలని గతంలో మంత్రి కాలువ శ్రీనివాసులు ఆదేశించినా వైద్య, ఆరోగ్య శాఖ ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. గ్రామంలో నామమాత్ర వైద్య శిబిరంతో ప్రయోజనం లేదని, ఇకనైనా అధికారులు స్పందించి గ్రామంలో అత్యవసర చికిత్సా శిబిరం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జ్వర తీవ్రత ఎక్కువగా ఉన్న వారిని జిల్లా కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స అందించే చర్యలు చేపట్టాలని విన్నవిస్తున్నారు.



జ్వరంతో బాధపడుతున్న మహిళ



చిత్రంలో కనిపిస్తున్నది బషీర్ (35), అతడి కుమారుడు ఇంతియాజ్(14)లు. వీరిద్దరికీ గత 15 రోజుల క్రితం జ్వరం సోకింది. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, ఆర్ఎంపీ వైద్యులతో చికిత్స చేయించుకున్నా తగ్గక పోవడంతో ఆగస్టు మొదటి వారంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లారు. వీరితో గ్రామానికి చెందిన చిన్నారి ఋషి (3) ముగ్గురిని ఇటీవల జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించి రక్త పరీక్షలు నిర్వహించారు. ముగ్గురికీ డెంగీ జ్వరం సోకినట్లుగా నిర్ధరించి చికిత్సలు అందించారు. వారు ప్రస్తుతం గ్రామంలో కోలుకొంటున్నారు.

వైద్యానికి రూ.లక్షన్నర ఖర్చు

- రామలింగ, బెణికల్లు



మా ఇంట్లో వారికి ఆరుగురికి డెంగీ జ్వరం సోకడంతో వైద్యం కోసం రూ.1.50 లక్షల వరకు ఖర్చు అయింది. గ్రామంలో డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నా వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నామమాత్ర వైద్య శిబిరంతో ఎటువంటి ప్రయోజనం ఒనగూరడం లేదు. జ్వరాలు సోకిన వారికి మెరుగైన వైద్యం అందించే దిశగా అత్యవసర చికిత్సా విభాగం ఏర్పాటు చేయాలి. లేదా జ్వర పీడితులను ప్రత్యేక వాహనంలో జిల్లా కేంద్రానికి తరలించే దిశగా చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వం స్పందించాలి

- శివశంకర, బెణికల్లు



గ్రామంలో గత రెండు నెలలుగా రోజూ జ్వర పీడితులు సమీపంలోని బళ్లారి వెళ్లి చికిత్స పొందుతూ వేలాది రూపాయలు ఖర్చు చేసుకొంటున్నారు. గ్రామంలో వందల కుటుంబాలు జ్వరాలు సోకి అప్పులు చేసి చికిత్సలు పొందుతున్నా, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు చీమకుట్టినట్లయినా స్పందించడం లేదు.. వంద కి.మీ. దూరంలో ఉన్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం స్పందించి గ్రామంలో జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

తగు చర్యలు చేపడతాం

- వెంకట రమణ, జిల్లా వైద్యాధికారి

గ్రామంలో డెంగీ జ్వరాలు ప్రబలుతున్న విషయం వాస్తవమే. గ్రామానికి సంబంధించి ముగ్గురికి డెంగీ జ్వరం వచ్చినట్లుగా గుర్తించాం. జ్వరాల నియంత్రణకు గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. స్థానిక వైద్య, ఆరోగ్య సిబ్బందితో చర్చించి, జ్వర పీడితులకు అందించాల్సి చికిత్స గురించి తగు నిర్ణయం తీసుకుంటాం. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగించి మెరుగైన చికిత్స అందించి జ్వరాల నియంత్రణకు చర్యలు చేపడతాం.

ఆసుపత్రులపై నిర్లక్ష్యం వీడాలి

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్యశాలల్లో ఉత్తమ సౌకర్యాలు కల్పించడంతో పాటు బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి నూర్‌మహమ్మద్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరప్రదేశ్ మెడికల్ కళాశాల ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 63 మంది పిల్లలు మృతి చెందడం బాధాకరమన్నారు. ఆక్సిజన్ అందించే ప్రక్రియను ప్రైవేట్‌కు అప్పగించడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. పిల్లల మృతికి కారణమైన వారిపై వెంటనే కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గోసంరక్షణకు రూ.70 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల కల్పనపై దృష్టి సారించకపోవడం దారుణమన్నారు. గుంటూరు ఆసుపత్రిలో గతంలో పందికొక్కులు, ఎలుకలు దర్శనమిచ్చాయని గుర్తుచేశారు. వసతి గృహ విద్యార్థులకు ప్రతి నెలా వైద్యులతో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు ప్రసాద్, రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద విధానం వద్దు




మాట్లాడుతున్న మాణిక్యం మనోహర్‌రావు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కాంట్రాక్టు విధానాన్ని వెంటనే రద్దు చేసి, కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి మాణిక్యం మనోహర్‌రావు తెలిపారు. ఆదివారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి అధ్యక్షతన అనంతపురంలోని వీకే మెమోరియల్ హాల్‌లో నిర్వహిస్తున్న రాయలసీమ ప్రాంతీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించుకున్న కార్మిక సంక్షేమ చట్టాలను సవరించి, కార్పొరేట్, ప్రైవేట్ రంగాలకు మేలు చేకూరుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒప్పంద పద్ధతిని అమలు చేస్తూ గుత్తేదారులకు లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని న్యాయస్థానం తీర్పును వెలువరించినా పట్టించుకోవడం లేదని గుర్తుచేశారు. కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి, వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు చలసాని వెంకటరామారావు మాట్లాడారు. కార్మికుల సమస్యలపై ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లలితమ్మ, భాగ్యలక్ష్మి, కర్నూలు, కడప ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శులు మునెప్ప, నాగసుబ్బారెడ్డి, రాయలసీమ జిల్లాల నాయకులు సుంకయ్య, అజయ్‌బాబు, మల్లికార్జున, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పది నిమిషాల్లో పాసు పుస్తకం

మీ-సేవా కేంద్రాల్లో అందుబాటులో..



పాసు పుస్తకం అందుకుంటున్న రైతు

పుట్టపర్తి(గ్రామీణం),న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్ని సాంకేతిక పద్ధతులు అమల్లోకి తెచ్చినా రెవెన్యూ పరంగా సేవలు పొందడంలో రైతులకు తిప్పలు తప్పడంలేదు. అయినప్పటికీ ప్రభుత్వం పారదర్శకతకోసం వినూత్న విధానాలను అమల్లోకి తెస్తోంది. ప్రధానంగా రెవెన్యూ శాఖ ప్రక్షాళనకు నిరంతరం పరిశోధనలు చేస్తోంది. ఇప్పటికే 95 శాతం సేవలను ఆన్‌లైన్ చేసి మీసేవా కేంద్రాల ద్వారా అందేలా చేసింది. అయినా రైతులు పట్టాదారు పుస్తకం పొందడానికి నెలల తరబడి ఎదురు చూడటం, రెవెన్యూ కార్యాలయాలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం రివాజు అయిపోయింది. ఈజాడ్యాన్ని అధిగమించడానికి, అవినీతి, అవకతవకలకు ఆస్కారంలేకుండా వేగంగా, సులభంగా పారదర్శకత పాలన అందించడానికి సాంకేతికతలో మార్పులు తీసుకొచ్చింది. నూతన విధానంలో పట్టాదారు పాసుపుస్తకం అందించే చర్యలకు శ్రీకారం చుట్టింది. పట్టాదారు పాసుపుస్తకం కావాలనుకునే రైతులు మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకుంటే పది నిమిషాల్లో పుస్తకం మీ చేతికి అందేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు.

రెండు రూపాల్లో ..

నూతనంగా పద్ధతి ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం రెండు రూపల్లో లభ్యమవుతుంది. రైతు ఫొటోతో కూడిన ఒకే పత్రంగా, పుస్తకం రూపంలో ఇస్తారు. పత్రం కావాలంటే రూ.25, పుస్తకం కావాలంటే రూ.135 చెల్లించాలి. రెండూ పట్టాదారు పాసు పుస్తకాలుగానే పరిగణించాలని ప్రభుత్వం సూచించింది. ఈ రెండూ కాకుండా రూ.35లతో మ్యుటేషన్ పత్రం విడిగా పొందవచ్చు. రైతు 1-బి నంబరు, చరవాణి నంబరు చెప్పి వేలి ముద్రలు వేస్తే చాలు పట్టాదారు పాసు పుస్తకం వస్తుంది. అందులో రైతు ఫొటో, భూములు వివరాలు స్పష్టంగా ఉంటాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుం రైతు ఫొటోతో వచ్చే భూ వివరాల పత్రం ప్రామాణికంగా తీసుకుని పాసుపుస్తకంగా పరిగణించాల్సి ఉంది. అందుకు రైతు కేవలం రూ.25 చెల్లిస్తే సరిపోతుంది. పుస్తకం రూపంలో కావాలన్నా కూడా పొందవచ్చు.

రైతులకు సౌలభ్యం


- బానుమూర్తి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మీసేవాకేంద్రాల సంఘం



కొత్త విధానంలో పట్టాదారు పాసుపుస్తకం పొందడం సులభం. కేవలం పది నిమిషాల్లోనే పుస్తకం రైతు చేతికి ఇస్తాం. రైతు 1-బి, ఫోన్ నంబరు ఇస్తేచాలు. పత్రం, పుస్తకం రెండు రూపాల్లో పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవచ్చు. రెండు ప్రామాణికంగా ఉంటాయి. రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

ఆదర్శం

పట్టణ వాసం.. పల్లెతో సావాసం!



పొలంలో నిర్మించిన భారీ నీటి తొట్టె

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే.. నాలుగు పంటలు సాగు
- 20 ఎకరాల్లో గాండ్లపర్తి యువకుడి ఆధునిక వ్యవసాయం

ఉన్నత చదువులు చదివి పెద్ద ఉద్యోగాలు చేస్తూ ఇతర పట్టణాలలో సుఖజీవనం గడుపుతున్న యువత ఆలోచనల్లో మార్పు వస్తోంది. చక్కటి ఉద్యోగాలు చేస్తూనే.. వారాంతపు సెలవుల్లో సొంత గ్రామాలకు వచ్చి వ్యవసాయంపై మక్కువ పెంచుకుంటున్నారు. సొంత గ్రామాల్లో తల్లిదండ్రులు సంపాదించిన వ్యవసాయ భూములను బీడు పెట్టకుండా.. ఉన్న వనరులను అందుబాటులోకి తీసుకువచ్చి పంటలు సాగు చేస్తున్నారు. తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో వివిధ పంటలు సాగుచేస్తూ మెరుగైన ఆదాయాన్ని పొందుతున్నారు.

- గాండ్లపర్తి (రాప్తాడు), న్యూస్‌టుడే

రాప్తాడు మండలంలోని గాండ్లపర్తి గ్రామ నివాసి శివప్రసాద్ ఎంబీఏ చదివి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. తల్లితండ్రులు సంపాదించిన 15 ఎకరాల వ్యవసాయ పొలంతో పాటు మరో ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని వివిధ పంటలు సాగుచేస్తున్నాడు. 20 ఎకరాల పొలంలో మూడు బోర్లు వేయించారు. ఒక్కో బోరులో రెండు ఇంచుల మేర నీరు సమకూరింది. 20 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసిన పంటలకు నీరు సమకూర్చేందుకు పొలంలో పెద్ద నీటి తొట్టెను నిర్మించారు. దీనిలో దాదాపు 20 లక్షల లీటర్ల మేర నీరు నిల్వ చేసి ఉంచుతున్నాడు. ఎనిమిది ఎకరాల్లో అరటి, ఐదు ఎకరాల్లో జామ, నాలుగు ఎకరాల్లో అల్లం, మూడు ఎకరాల్లో అనప పంటలు సాగుచేశాడు. నీటి తొట్టె నిర్మాణానికి దాదాపు రూ.3 లక్షలు వెచ్చించారు. పెద్దగా నిర్మించిన నీటి తొట్టిలో చిన్నారులు, పాడిపశువులు పడిపోకుండా జాగ్రత్తలు తీసుకుని, ఇనుప రేకులు అమర్చి పైకప్పు నిర్మించాడు. 20 ఎకరాల్లో పంటలు సాగుచేయడానికి మరో రూ.10 లక్షల మేర పెట్టుబడి పెట్టాడు. ఎనిమిది ఎకరాల్లో అరటి పంటను పండించడంతో మూడు నెలల క్రితం రూ.10 లక్షల వరకు వచ్చింది. అనప, జామ, అల్లం పంటలు చేతికి అందాల్సి ఉంది.

ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో జామకాయ, అల్లం, అనప పంటలకు మంచి గిట్టుబాటు ధర లభిస్తోంది. సంప్రదాయ పంటలు సాగు చేస్తూ రూ.లక్షలు పెట్టుబడులు వెచ్చించి.. వాటికి నీరు సమకూర్చలేక పలువురు నష్టపోతున్న తరుణంలో భిన్న పంథాలో ముందుకు వెళుతున్నాడు. ఉన్న నీటిని ఒక చోటికి చేర్చి బిందు పరికరాల సాయంతో పంటలు సాగుచేస్తున్నాడు. పది మంది వ్యవసాయ కూలీలకు జీవన భృతి కల్పిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నాడు. రాబోయే రోజుల్లో సాగుచేసిన పంటలకు రెట్టింపు ప్రతిఫలం చేతికి అందే అవకాశం ఉంది.



అరటి తోట



సాగుచేసిన అనప

వారానికి రెండు రోజులు వెచ్చిస్తున్నా



ఐదు సంవత్సరాల క్రితం ఎంబీఏ పూర్తిచేయటంతో బెంగళూరులోని ప్రైవేటు సాఫ్ట్‌వేర్ కంపెనీ (యాక్సెంచెర్)లో ఉద్యోగం వచ్చింది. మా తల్లితండ్రులు వ్యవసాయం చేయలేక పొలాన్ని బీడుగా వదిలేస్తున్నారు. చిన్ననాటి నుంచి రోజూ వ్యవసాయ పొలాల్లో తిరుగుతూ పచ్చదనం చూసిన మధ్య పెరిగిన నాకు వ్యవసాయం చేయాలనే ఆలోచన వచ్చింది. పట్టణాల్లో ఉద్యోగం చేస్తూ పంటలు సాగుచేయాలనే లక్ష్యంతో వారానికి రెండు రోజులు గ్రామానికి వచ్చి పంటల సంరక్షణ చూసుకుంటున్నాను. పట్టణాల్లో ఉదోగ్యం చేస్తున్నామని, సొంత ఊరిలో ఉన్న భూములను బీడు పెట్టకుండా.. పంటలు పండిస్తేనే పది మందికీ ఆహారం లభిస్తుంది. ***- శివప్రసాద్, సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉద్యోగి***



బాలికల ఓవరాల్ ఛాంపియన్ ఆర్డీటీ జట్టు

జూడోలో గ్రామీణుల సత్తా

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి సబ్‌జూనియర్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీల్లో గ్రామీణ క్రీడాకారులు సత్తాచాటారు. వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి పతకాలు కైవశం చేసుకున్నారు. ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 240 మంది పాల్గొన్నారు. జిల్లాస్థాయి బాలుర ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను అనంతపురం గుడ్ చిల్డ్రన్ పాఠశాల జట్టు సొంతం చేసుకుంది. వివిధ బరువు విభాగాల్లో ఈ పాఠశాల ఆటగాళ్లు ప్రత్యర్థులను చిత్తుచేసి పతకాలు అందుకున్నారు. రెండోస్థానంలో ఆర్డీటీ జూడో అకాడమీ జట్టు నిలిచింది. జిల్లాస్థాయి బాలికల ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ఆర్డీటీ అకాడమీ జట్టు సొంతం చేసుకుంది. రెండోస్థానంలో చిగిచెర్ల జిల్లా పరిషత్ పాఠశాల జట్టు నిలిచింది. ఈ పోటీలు ఆదివారం అనంత క్రీడాగ్రామంలో ఆసక్తిగా జరిగాయి. ముగింపు కార్యక్రమానికి కళ్యాణదుర్గం ఆర్డీఓ రామారావు, గుడ్ చిల్డ్రన్ పాఠశాల కరస్పాండెంట్ చంద్ర, జూడో సంఘం కార్యదర్శి బాబు, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ తదితరులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు.



మార్కెట్‌లో విక్రయానికి సిద్ధంగా ఉల్లి

ఉల్లి ధరకు రెక్కలు

ధర్మవరం, న్యూస్‌టుడే: ఉల్లి ధర రోజురోజుకూ పెరుగుతోంది. కొన్ని నెలలుగా కిలో ఉల్లి రూ.15 నుంచి రూ.20కి విక్రయించారు. ఈ నెల ప్రారంభం నుంచే ధర పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం కిలో రూ.30 నుంచి రూ.40 వరకు విక్రయిస్తున్నారు. ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతుండడంతో డిమాండ్ అధికమైంది. కర్నూలు ప్రాంతంలో దొరికే ఉల్లి కిలో రూ.30కి విక్రయిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి వచ్చే ఉల్లి మేలు రకం కావడంతో వాటి ధర అధికంగానే ఉంది. కిలో రూ.40 పలుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో ఈ ఏడాది ఉల్లిసాగు విస్తీర్ణం తక్కువగా ఉంది. బోరుబావుల కింద సాగు చేసేందుకు నీరు లేకపోవడం, భూగర్భజలాలు అడుగంటడంతో కర్నూలు జిల్లా మినహా మిగిలిన ప్రాంతాల్లో ఉల్లిసాగు విస్తీర్ణం అరకొరగానే ఉంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో పండిన ఉల్లిని దక్షిణాది రాష్ట్రాల వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఉల్లి బాంబు పేలకముందే కొనుగోలు చేసేవారు అధికం కావడంతో డిమాండ్‌కు మరో కారణంగా ఉంది.

తైక్వాండోలో పతకాల పంట

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సబ్‌జూనియర్, క్యాడెట్ విభాగం తైక్వాండో పోటీలు ఆదివారం ముగిశాయి. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు చక్కగా ఫైట్ చేసి పతకాలు సాధించారు. భాష్యం పాఠశాల విద్యార్థులు అత్యధికంగా 12 పతకాలు సాధించి తొలిస్థానం సాధించారు. రెండోస్థానంలో విన్సెంట్ డీపాల్ పాఠశాల జట్టు నిలిచింది. పామిడి పాఠశాల మూడోస్థానంలో నిలిచింది. డీఎస్ఏ స్టేడియంలో జరిగిన ముగింపు కార్యక్రమానికి తైక్వాండో సంఘం కార్యదర్శి గురుస్వామి, ఇతర సభ్యులు రామ్, తులసి, రమేష్, గణేష్, కేశవయ్య, బషీర్ తదితరులు హాజరై విజేతలకు పతకాలు ప్రదానం చేశారు.

ముగిసిన జిమ్నాస్టిక్స్ పోటీలు

కాకినాడ: కాకినాడలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిథమిక్ విభాగంలో ఆల్‌రౌండ్ ఛాంపియన్‌షిప్ విన్నర్స్‌గా తూర్పుగోదావరి, రన్నర్స్‌గా విశాఖ జిల్లాలు నిలిచాయి. అండర్-10 బాలికల విభాగంలో కృష్ణా ప్రథమ, గుంటూరు ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, బాలుర విభాగంలో విశాఖ ప్రథమ, తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానాలు సాధించాయి. అండర్-12 బాలుర విభాగంలో గుంటూరు, కడప, అండర్-14 బాలుర విభాగంలో గుంటూరు, కడప తొలి రెండు స్థానాల్లో నిలిచాయి. విజేతలకు లయన్స్ ఎలైట్ క్లబ్ వ్యవస్థాపకులు మంజులూరి విశ్వేశ్వరరావు, ఓఎన్‌జీసీ ఏడీ అలోక్‌నందన్ బహుమతులు అందజేశారు. క్రీడలకు ఓఎన్‌జీసీ, రిలయన్స్, ప్రగతి, శాప్, లయన్స్ ఎలైట్ క్లబ్ తదితర సంస్థలు ఆర్థిక సహకారం అందించినందుకు సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంఘ సెక్రటరీ రామరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఈనాడు పెళ్లిపందిరి.నెట్
ఆగస్టు 27న కర్నూలులో
వీరశైవ లింగాయత్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ కర్నూలులో పరిచయ వేదిక నిర్వహిస్తుంది. రిజిస్ట్రేషన్స్ దిగువ చిరునామాల్లో / ఆన్‌లైన్ www.eenadupellipandiri.net లో కూడా చేసుకోవచ్చు.



వేదిక : అవోప సేవ సదన్, BSNL క్వార్టర్స్ ఎదురుగా, సుంకేశుల రోడ్, రోజా స్ట్రీట్, కర్నూలు
తేది : ఆగస్టు 27, 2017 ఆదివారం
సమయం : ఉదయం గం. 9:00 ల నుండి

వీరశైవ లింగాయత్
వధూవరుల వివాహ పరిచయ వేదిక

10% Discount
ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఫోన్ : 8008551140
40/319-1, ఈనాడు ఆఫీస్, 1వ అంతస్తు, రాజ్ థియేటర్ ఎదురుగా, రాజ్ విహార్, కర్నూలు.

ప్రత్యేకతలివీ:-
- వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
- వధువు / వరుడు వివరాలతో కూడిన సి.డి. పంపిణీ.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 "కాంటాక్ట్ నంబర్స్" 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
- ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
- పరిచయ వేదికకు వచ్చిన వధువు/వరుడు తో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
- రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2,100/- మాత్రమే.

ఈనాడు

(ఈ క్రింద ఇచ్చిన ఈనాడు కార్యాలయాలలో (ఉ॥ గం. 09.00 ల నుండి సాయంత్రం గం. 05.30 ల వరకు) వివరాలు నమోదు చేసుకోవచ్చు.)
రిజిస్ట్రేషన్ కోసం వచ్చునపుడు వధువు / వరుడుల ఐ.డి. ప్రూఫ్ తీసుకురాగలరు.
ANANTAPUR : 8008551134 | KADAPA : 8008551141 | TIRUPATI : 9100058126 | NELLORE : 9704671294 | MAHABOOBNAGAR : 8008551130



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత

-సి.హెచ్.వెంకట్ రెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్టు సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 ఆగస్టు

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

ప్రతిభ

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer
1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \le R \le N = G \ge T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \le E = T$; $R < Y$; $U \ge E$

2. Conclusions: I. $C > Y$ II. $U \ge Y$

3. Conclusions: I. $U \ge R$ II. $T \le U$

(4-5):
Statements: $P \ge R = B \le S$; $C \le B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \le Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP 4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O 4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G 5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay 4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi 4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex 4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena 4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan 4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer
1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer
1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P 4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three 4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday 3) M - Thursday 4) Q – Saturday 5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday 4) Tuesday 5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P 5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా ముకుందా!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!





ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది

- *భగవద్గీత*

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!

- ***దండెం రాజయ్య,*** *డోర్నకల్*

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.

- ***ఎం. లింగమూర్తి,*** *నల్లగొండ*

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?

- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA, MUKUNDA, HRSHIKESHA, MADHAVA, MURLIDHARA, ACYUTA, DAMODARA, MADHUSUDAN

జవాబులు: **చిలిపిప్రశ్న:** గంగా! **చెప్పగలరా:** మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

వాల్మీకుల అభివృద్ధికి కృషి

కమలానగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వాల్మీకుల అభివృద్ధికి ఐక్యంగా పోరాడాలని వాల్మీకి సేవాసమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు మద్దిలేటి పిలుపునిచ్చారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో వాల్మీకి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన వాల్మీకుల అభివృద్ధి, నూతన కమిటీ ఎంపికపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ రాష్ట్రంలో వాల్మీకులకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దరి చేరడం లేదని వాపోయారు. వాల్మీకులను ఎస్టీలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన రాష్ట్ర, జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు. వాల్మీకి సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడిగా మోహన్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు వెంకటేష్, లోకేష్, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వన్నురుస్వామి, రామకృష్ణ, చిన్నకంబగిరి, మహిళా సంఘ అధ్యక్షురాలిగా వాణిశ్రీ తదితరులను ఎన్నుకున్నారు. నాయకులు చంద్రశేఖర్, శివ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకెల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహ, మ.3.15: ఈవారం – మిక్స్డ్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

జెమిని: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO: **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

ఈటీవీ అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు
1. వర్షాకాలంలో అరటి తోటల్లో యాజమాన్యం
2. ప్రస్తుతం చెరకు పంట నాశించే పురుగులు - సమగ్ర నివారణ
3. చేపల పట్టుబడి సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు
ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు


ఈటీవీ ఆంధ్రప్రదేశ్ జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు
1. పొలాల్లోకి రొయ్యల ఫ్యాక్టరీ వ్యర్థాలు దిగుబడులు తగ్గి నష్టపోతున్న నెల్లూరు రైతులు
2. ఆశాజనకంగా డెల్టాలో అపరాల దిగుబడులు ధర పెరగాలని కోరుకుంటున్న కర్షకులు
జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కల పైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినప్పుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినప్పుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు భాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)


వివిధ ఓపీ విభాగాల్లో గేట్లువేసి...



ఎక్స్‌రే విభాగం వద్ద క్షతగాత్రుడి నిరీక్షణ

ఆదివారం ఆసుపత్రికి సెలవా!

హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఆదివారం వచ్చిందంటే చాలు సిబ్బంది మాయమైపోతుంటారు. 24 గంటల వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందనేది కేవలం ప్రచారానికేనా అన్నట్లుగా సిబ్బంది వ్యవహరిస్తున్నారు. ఓపీ వివిధ విభాగాల్లో గేట్లు మూసివేసేశారు. మందులు ఇచ్చే గదికి తాళాలున్నాయి. ప్రమాదంలో గాయపడి వచ్చిన రోగికి ఎక్స్‌రే తీయించేందుకు ఆ విభాగానికి వెళ్లగా తాళాలు వేసి ఉన్నాయి. బాధితులు అక్కడే నిరీక్షించారు. ఇదేమిటని సిబ్బందిని అడిగితే ఆదివారం కదా అలాగే ఉంటుందని సెలవిచ్చారు. ఆసుపత్రిలో ఒక వైద్యుడు మాత్రమే ఉదయం 6 గంటల నుంచి చికిత్స చేస్తూ కనిపించారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.

- చిత్రాలు: ఈనాడు, హిందూపురం


ప్రసూతి వార్డు వద్ద కనిపించని సిబ్బంది



మందులిచ్చే గదికి తాళాలు

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీలక్ష్మీనారసింహుడి ఆలయంలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి భక్తులకు స్వామివారి దర్శనం ఉంటుంది. ఉదయం ఏడు నుంచి 9 గంటల మధ్య 32అభిషేకాలు, ఐదు స్వర్ణకవచ సేవలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి 11గంటల వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం రెండుగంటల వరకు స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహిస్తారు. తిరిగి సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8 వరకు భక్తులకు స్వామివారి దర్శనం కొనసాగుతుంది. స్వామివారి నిత్యాన్నదానంలో ఆదివారం 1009మంది భోజనం చేశారు. ఆలయంలో బసచేసేందుకు 32గదులను రిజర్వుచేసుకున్నట్లు ఆలయవర్గాల సమాచారం. అన్నదానం కోసం భక్తుల నుంచి రూ. 72600వి రాళం అందినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

కనుల పండువగా విశాఖ భక్తుల పర్తి యాత్ర


పర్తియాత్రను ప్రారంభిస్తున్న ఆర్.జెరత్నాకర్ దంపతులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: విశాఖ భక్తులు సత్యసాయి భక్తిగీతాలను కీర్తిస్తూ.. భక్తిశ్రద్ధలతో సత్యసాయి మహానగర సంకీర్తన కనులపండువగా నిర్వహించారు. విశాఖ జిల్లా వ్యాప్తంగా 45 రోజుల పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి, సత్యసాయి మహాసమాధి దర్శనార్థం పర్తి యాత్రగా రెండు వేల మంది భక్తులు పుట్టపర్తి వచ్చారు. ఆదివారం హనుమాన్ కూడలిలో సత్యసాయి నగర సంకీర్తన కార్యక్రమాన్ని ట్రస్టుసభ్యులు ఆర్. జె. రత్నాకర్, హిమవాహిని దంపతులు ప్రారంభించారు. హనుమాన్‌కూడలి నుంచి విద్యాగిరి వరకు సత్యసాయి పల్లకీ ఊరేగింపుగా.. సత్యసాయి భక్తిగీతాలను ఆలపిస్తూ.. చెక్కభజన, కోలాటం, సంప్రదాయనృత్యాలను ప్రదర్శిస్తూ కనులపండువగా పురవీధుల్లో నగర సంకీర్తన నిర్వహించారు. వేలాది మంది భక్తుల సత్యసాయి సాయి నామస్మరణతో పుట్టపర్తి పులకించిపోయింది. సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. రెండు రోజుల పాటు ప్రశాంతినిలయంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో బాలవికాస్ విద్యార్థులు 'మీరా మాధురి' నృత్య కార్యక్రమాన్ని ప్రదర్శించనున్నారు.



నగర సంకీర్తనలో పాల్గొన్న భక్తులు


సాయియూత్ నృత్యం


ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు


ఆలయ ద్వారానికి ముస్తాబు

శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబు


✦ ఇస్కాన్‌లో ఏర్పాట్లు పూర్తి ✦ నేటి నుంచి ఉత్సవాలు

అనంత గ్రామీణం (సోమలదొడ్డి), న్యూస్‌టుడే: శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఇస్కాన్ మందిరం ముస్తాబయింది. మూడు రోజుల పాటు కనుల పండువగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ప్రారంభమయ్యే వేడుకలు ఈనెల 16 వరకు కొనసాగనున్నాయి. రాధాకృష్ణుల విగ్రహాలను రోజుకో రకంగా అలంకరిస్తారు. దేదీప్యమానంగా వెలిగే విద్యుత్తు కాంతుల మధ్య ఇస్కాన్‌కు కొత్తశోభ సంతరించుకుంది. భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా మూడు వరుసలకు బ్యారికేడ్లు సిద్ధం చేశారు. గతంలో రాధాకృష్ణుల దర్శనానికి వెళ్లి రావడానికి కొంత అసౌకర్యంగా ఉండేది. రెండో ద్వారం తెరవడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో 90 వేల నుంచి లక్ష మంది భక్తులు దర్శనానికి వస్తారని అంచనా. ఆలయం వద్ద గ్రామీణ పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం పోలీసులు ఆలయం వద్ద సమావేశమై బందోబస్తుపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ జీఎం దామోదర గౌరంగదాస్ మాట్లాడుతూ సోమవారం చిన్న పిల్లలకు శ్రీకృష్ణ వేషధారణ ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. వరుణయాగం, ఊంజల సేవ, శయన హారతి ఇస్తామన్నారు. భక్తుల్లో కృష్ణతత్వం నింపడానికి భాగవత ప్రవచనాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రెండోరోజు మంగళవారం జన్మాష్టమి రోజున హరినామ సంకీర్తన, విష్ణుసహస్రనామ స్తోత్రం, ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. అదే రోజు రాత్రి 11.30 గంటలకు పుష్పాభిషేకం నిర్వహిస్తామన్నారు. చివరి రోజు ప్రభుపాద లీలామృత శ్రవణం, నగర సంకీర్తన ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 11 నుంచి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని ఆయన వివరించారు. ఉచిత బస్సు సౌకర్యం ఉందన్నారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


రాధాకృష్ణుల అలంకరణ

"వేలాది అభ్యర్థులను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన సంస్థ"
DSC-SGT/ S.A.
SGT → 7th బ్యాచ్
S.A. → Social/TPT బ్యాచ్‌లకు
ఫ్రీ డెమో 20-08-17 ఉ॥ 10 గం॥లకు
కుట్టి కాలేజ్
రాజు రోడ్, అనంతపురం
08554-223304
గర్ల్స్ రెసిడెన్సి బ్యాచ్: 2nd క్రాస్, అశోక్‌నగర్, సెల్: 9573437574
డైలీ టెస్ట్, వీక్లీ గ్రాండ్ టెస్ట్ "కుట్టి" ప్రత్యేకత

DSC-14లో 1,2,2,3,3,4... ర్యాంకులు, అత్యధిక Jobs సాధించిన సంస్థ - ప్రజ్ఞ
DSC-SGT TPT SA(All) ఉచిత అవగాహన సదస్సులు
నేడు 9am: అనంతపురం: ప్రజ్ఞ ఎడ్యుకేషనల్ అకాడమి
నేడు 9am: కదిరి: దాదా ఫంక్షన్‌హాల్
ప్రజ్ఞ DEO ఆఫీస్‌లైన్, ATP 8886777020
అడ్మిషన్లు జరుగుచున్నవి
బ్యాచ్‌లు ప్రారంభం: 16th Aug@ 9am



ప్రకటన విభాగం సెల్ నెంబర్లు: అనంతపురం: 9989997628, 8008111285, 8008709788, 8008554500, హిందూపురం: 8008001642, 9000766043 పెనుకొండ: 8008709783, గుంతకల్లు: 8008709787, గుత్తి : 9963804820, ధర్మవరం: 8008001769, కదిరి: 8008554503, రాయదుర్గం: 8008532692 కళ్యాణదుర్గం: 8008709785, మడకశిర: 8008554501
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును